


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

శుక్రవారం 25 జూలై 2025

పేజీలు - 10




# మార్వా?.. చేర్వా?

కడప జిల్లా నుంచి మాధవీరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ పేర్లు వినిపిస్తుంటాయి. వచ్చే మంత్రి వర్గంలోనైనా బెర్తు దక్కే అవకాశం ఉందో? లేదో?. అయితే ఇప్పటికే పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులరెడ్డి (వాసు), మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌లు వేరువేరుగా అధినేత చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌ను కలిసి మంత్రివర్గ అవకాశాన్ని కోరినట్లు తెలుస్తోంది.





- ఆగస్టు 6 తరువాత మంత్రివర్గ విస్తరణ?
- రేసులో జిల్లా ఎమ్మెల్యేలు మాధవీరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్
- యాదవ్ సామాజిక వర్గం నుంచి తెరపైకి వచ్చిన టీడీపీ అధ్యక్షుడు వల్లా శ్రీనివాస్
- పల్లా మంత్రిపదవితో సుధాకర్ యాదవ్‌కు మెలిక?
- ఉమ్మడి కడప జిల్లా మంత్రి మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి పదవిపై జోరుగా చర్చ
- ఆయన స్థానం నల్లారికి అంటూ ప్రచారం?

కడప బ్యూరో- మేజర్‌న్యూస్

ఇక ఉమ్మడి కడప జిల్లా నుంచి ప్రస్తుతం మంత్రి వర్గంలో కొనసాగుతున్న మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి పేరు విస్తరణ అనగానే ప్రతిసారి వినిపిస్తోంది. అయితే పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన రామప్రసాద్‌రెడ్డిని పక్కనపెట్టే అవకాశం లేదని పార్టీలోని ఒక వర్గం గట్టిగా చెబుతోంది.

యాదవ వర్గానికి చెందిన మంత్రి పార్థసారథి కులసమీకరణల నేపథ్యంలో తొలగించక తప్పందంటున్నారు. ఇదే బీసీ యాదవ సామాజిక వర్గం నుంచి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఆయన గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు.

## చిదిమేస్తున్న... కల్తీ ఆహారం

**నగరంలో పుట్టగొడుగుల్లా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు**

**జాడ లేని ఫుడ్ ఇన్‌స్పెక్టర్**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో రోజురోజుకు పుట్టగొడుగుల్లా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయి, కలర్,కలర్ సాసులతో విష పదార్థాలు టెస్టింగ్ సాల్ట్ తో చిన్న పిల్లల ప్రాణాలను హరిస్తున్నాయి, అభం శుభం తెలియని చిన్న పిల్లలకు నోటికి రుచి తగలంతో సాయంకాలం స్కూలు నుంచి వచ్చి రాకముందే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వద్దకు పరుగులు పెడుతున్నారు ఇవేమీ తెలియని పెద్దలు పిల్లలను ఆనందపరిచేందుకు వారికి కావాల్సినవి ఇప్పిస్తున్నారు, కడప నగరంలో సుమారు 250 కి పైగా ఆహార విక్రయ కేంద్రాలు ఉన్నాయి, ఇందులో 50 శాతం దుకాణాలకు అనుమతులు లేవు, ఎర్రముక్కపల్లి సర్కిల్, ఐటిఐ సర్కిల్, బిల్డప్, వినాయక నగర్, రాజీవ్ పార్క్ సెంటర్, ఎల్ఐసి సెంటర్, వై జంక్షన్, అప్సర కూడళ్లలో ప్రాంతాలలో ఇలాంటి దుకాణాలే ఎక్కువ, నాణ్యత లేని నూనె, నిలువ ఉంచిన మాంసము, కూరగాయలతో ఇష్టానుసారంగా ఆహారాన్ని తయారు చేసి విక్రయిస్తున్నాంతో ప్రజలు అనారోగ్యం ..మిగతా 2పేజీలో

## రాష్ట్ర అభివృద్ధి కూటమికే సాధ్యం

**ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి**



3లో

## ఉపాధి కూలీల ఆకలి కేకలు

- 10 వారాలుగా అందని కూలి నగదు
- ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు
- ఉపాధి హామీ పథకంపై నమ్మకం కోల్పోతున్న కూలీలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** మండలం పరిధిలో 17 గ్రామపంచాయతీలో ఉన్నాయి. ఈ గ్రామ పంచాయతీలో సుమారు 5 వేలకు పైగా ఉపాధి జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం 1600 మందికి పైగా ఉపాధి పనులకు పోతూ ఉన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు జరుగుతున్న ఆయా గ్రామాలలో లోని కూలీలకు గత రెండున్నర నెలలుగా వేతనాలు రావాల్సి ఉంది. మే రెండో వారం నుంచి ఈ నెల మూడో వారం వరకు అంటే పది వారాలు పాటు పనిచేసిన కూలీలకు వేతనాలు అందాల్సి ఉంది. ఏ పూటకు ఆ పూట ..మిగతా 2పేజీలో

## ప్రతి మండలంలో సెంట్రలైజ్డ్ ... ఆటోమేషన్ కిచెన్

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**సీకే దిన్నె, జే.కొత్తపల్లె జెడ్పి హైస్కూల్ సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ ఏర్పాట్ల పరిశీలన**



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్ (మోడల్ కిచెన్) లను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ హాల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణ ..మిగతా 3పేజీలో

# మార్పా?..చేర్పా..?

**కడప బ్యూరో- మేజర్‌న్యూస్ :**
కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత మంత్రివర్గ విస్తరణకు తెరలేవనుంది. ఆ మేరకు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పార్టీవర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం... ఆగష్టు 6 తరువాత మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందంటున్నారు. నిజానికి ఆగస్టులో విస్తరణ ఉంటుందన్న ప్రచారం, చాలాకాలం నుంచి జరుగుతున్న విషయం తెలిసిందే. ఆ ప్రకారంగా ఆగస్టు 6 తరువాత జరిగే విస్తరణలో... దాదాపు 7, 6 మంది సిట్టింగులకు స్థానభ్రంశం ఉండవచ్చని తెలుస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు వారికి ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోకపోవడమే మంత్రుల మార్పుకు కారణమంటున్నారు. వీరు అటు తమ శాఖతో పాటు, సొంత జిల్లా, నియోజకవర్గాల్లో పట్టు సాధించకపోవడమే దానికి కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఆ క్రమంలో వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పార్థసారథి, కందుల దుర్గేష్, కింజారపు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి కొనసాగడం అనుమానమేనంటున్నారు. వారి స్థానాల్లో ఆయా జిల్లాల నుంచి.. ఆయా సామాజిక వర్గాల నుంచి కొత్తవారికి, సీనియర్లకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఉమ్మడి కడప జిల్లా నుంచి ఎవరికి అవకాశం లభిస్తుందనే చర్చ సాగుతోంది. జిల్లాలో టీడీపీ నుంచి గెలుపొందిన కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌లు మంత్రి పదవులు ఆశిస్తూ..గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

అయితే ఎప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిపినా సుభాష్ కొండపల్లి, మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి అచ్చెన్నాయుడు స్థానాలకు ఎసరు తప్పదన్న ప్రచారం సోషల్ మీడియాలో ఎప్పటినుంచో పెద్దఎత్తున జరుగుతుండటం విశేషం. కాగా మంత్రి అచ్చెన్నాయుడుకు మళ్లీ రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చి, ప్రస్తుత రాష్ట్ర పార్టీ పార్టీ అధ్యక్షుడు, యాదవ వర్గానికి చెందిన పల్లా శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వవచ్చని తెలుస్తోంది. ఆమేరకు ఆయనకు హామీ కూడా లభించిందంటున్నారు. ఫలితంగా అదే యాదవ వర్గానికి చెందిన మంత్రి పార్థసారథి కులసమీకరణల నేపథ్యంలో తొలగించక తప్పదంటున్నారు. ఇదే బీసీ యాదవ సామాజిక వర్గం నుంచి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఆయన గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. అధినేత చంద్రబాబు అండదండలు కూడా సుధాకర్ యాదవ్‌కు పుష్కలంగా ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఈసారి విస్తరణలో తప్పక అవకాశం లభిస్తుందని ధీమాగా ఉన్నారు.

ఇక ఉమ్మడి కడప జిల్లా నుంచి ప్రస్తుతం మంత్రి వర్గంలో కొనసాగుతున్న మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి పేరు విస్తరణ అనగానే ప్రతిసారి వినిపిస్తోంది. అయితే పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన రామప్రసాద్‌రెడ్డిని పక్కనపెట్టే అవకాశం లేదని పార్టీలోని ఒక వర్గం గట్టిగా చెబుతోంది. సీఎం చంద్రబాబు అండదండలు పుష్కలంగా ఉన్నాయని, ఎటువంటి వివాదాలకు పోకుండా తనకు అప్పగించిన పని చేస్తూ సర్దుకుపోతున్నారనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. అయితే ఆయన స్థానంలో చిత్తూరు జిల్లాకు చెందిన పీలేరు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి అవకాశం ఇవ్వవచ్చన్న వాదన లేకపోలేదు. ఉమ్మడి కడప జిల్లా నుంచి కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డిలు మంత్రిపదవులు ఆశిస్తున్నారు. ఇటీవల ముగిసిన మహానాడును విజయవంతం చేయడంలో వీరు అద్భుతమైన పాత్ర పోషించి అధినేత చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ ప్రశంసలు పొందారు. ఇరువురు తొలిసారి ఎమ్మెల్యేలే. ఉన్నత విద్యావంతులు. రాజకీయ నేపథ్యమున్న కుటుంబాలు. మొదటి విస్తరణలోనే వీరి పేర్లు వినిపించినా ఊహించని సమీకరణలతో వీరికి అవకాశం దక్కలేదు. మాధవీరెడ్డిని ప్రభుత్వ విప్ పదవికి ఎంపిక చేశారు. కానీ విభజిత వైయస్‌ఆర్ కడప జిల్లాకు ఒక్క మంత్రి పదవి కూడా కేటాయించలేదు. ఉమ్మడి కడప జిల్లా ప్రాతిపాధికగా రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందిన రామప్రసాద్‌రెడ్డికి అవకాశం కల్పించారు. అందువల్ల ఎప్పుడు మంత్రి వర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చినా కడప జిల్లా నుంచి మాధవీరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్ పేర్లు వినిపిస్తుంటాయి. వచ్చే మంత్రి వర్గంలోనైనా బెర్తు దక్కించుకునేందుకు ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలు ఎవరి వంతు ప్రయత్నాలు వారు చేస్తున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి(వాసు), మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌లు వేరువేరుగా అధినేత చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌ను కలిసి మంత్రివర్గ అవకాశాన్ని కోరినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ వచ్చే విస్తరణలోనైనా కడప జిల్లా నేతలకు అవకాశం కల్పించాలనే డిమాండ్ పెరుగుతోంది.

## చిదిమేస్తున్న కల్తీ ఆహారం

(మొదటి పేజీ తరువాయి)



చెందుతున్నారు, ఎక్కువగాఫుడ్ పాయిజన్ కేసులు ఆసుపత్రుల్లో నమోదవుతున్నాయి, చిన్నపిల్లలకు తెలియని చర్మవ్యాధులు అంటుకుంటు న్నాయి, కూడలల్లో హెూటల్లో చాలావరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు నిఘ పెట్టకపోవడంతో కుళ్ళిన మాంసంను తయారుచేసి అమ్ముతుండడంతో అవేవీ తెలియని జనాలు వాటిని తినడంతో అనారోగ్య పాలవుతున్నారు, ఏవైనా వాసన లాంటివి పసిగడితే ప్రజలు హెూటల్ యాజమాన్యాన్ని అడగడంతో వారిపై దాడి చేస్తున్నారు,

**తనిఖీలు అంతంత మాత్రమే..**

నిబంధనల ప్రకారము ఆహారము మాంసము దుకాణాలలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు నమూనాలు సేకరించి కల్తీ జరుగుతుందా లేదా అని నిర్ధారించాలి, కానీ క్షేత్రస్థాయిలో తనిఖీలు అసలు జరగడం లేదు, ఎవరైనా ఫిర్యాదు చేస్తే మొక్కుబడిగా చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ హెూటళ్లపై తనిఖీలు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.

## ఉపాధి కూలీల ఆకలి కేకలు

(మొదటి పేజీ తరువాయి)



పనులు చేసుకొని జీవించే పేదలు ఇన్నేసి వారాల తరబడి వేతనాలు అందకపోవడముతో కూలీలు వస్తువులతో గడపాల్సి వస్తుంది. గతంలో వారం మార్చి వారం కూలీలకు వేతనాలు అందుతూ ఉండేవి. అయితే కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చాక ఈ విధానానికి స్వస్తి పలికి మూడు నాలుగు వారాలకు కూలి మొత్తాలను అందిస్తోంది. అయితే ప్రస్తుతం ఏకంగా రెండున్నర నెలలు అంటే 10 వారాల పాటు వేతనాలకు బ్రేక్ పడింది. ఈ పరిస్థితులలో పనులు చేసిన కూలీలు ఆకలి దప్పికలతో అలమటించాల్సి వస్తోంది. ఈ క్రమంలో నిరాశకు కూరుకుపోతున్న పేదలు ఉపాధి హామీ పనులపై ఆసక్తి చూపలేకపోతున్నారు. దీంతో అనేక గ్రామాలలో కూలీలు పనులను వేరే ఇతర పనులకు పోతో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అక్కడక్కడ ఉపాధి పనులు జరుగుతున్నాయి. కూలీ డబ్బులు జమ కాకపోవడంతో నెలవారీగా కట్టాల్సిన పొదుపు సంఘాల కంతులు కట్టలేక కూలీలు నానా కష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చేసిన పనికి కూలి డబ్బులను విడుదల చేసి అకౌంట్లో జమ చేయాలని పలువురు కూలీలు ఆవేదనతో కోరుతున్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న పరిపాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంటింటికి వెళ్లి వారి యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవాలని అధిష్టానం పిలుపుమేరకు తెల్లపాడు గ్రామంలో మాజీ డీలర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు రోషిరెడ్డి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి చెప్పిన సూచనలు సలహాల మేరకు క్షేత్రస్థాయిలో ప్రజలకు మండల స్థాయి అధికారులకు మధ్యన ఉండి వారికి రావలసిన సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసేందుకు నిరంతరం శ్రమిస్తామని అన్నారు.

## 14ఎర్రచందనం దుంగలు స్వాధీనం ఇద్దరు అరెస్ట్,




**చాపాడు మేజర్‌న్యూస్ :** వాహనంతో పాటు నాలుగు లక్షల విలువచేసే 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు చాపాడు ఎస్సై. చిన్న పెద్దయ్య తెలిపారు.. ప్రొద్దుటూరు – మైదుకూరు మార్గమధ్యంలో ఎర్రచందనం తరలిస్తున్నట్లు అందిన ముందస్తు సమాచారం మేరకు నాగులపల్లె క్రాస్ రోడ్డు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం వాహనం అనుమానస్పదంగా రావడంతో ఫారెస్ట్ సిబ్బంది మరియు చాపాడు పోలీసులు అప్రమత్తమై వాహనమును ముట్టడించి ఆ వాహనమును పరిశీలించగా అందులో ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఉన్న 14 ఎర్రచందనం దుంగలతోపాటు బోయ ఉదయ్ కుమార్, బోయ కిషోర్ అను వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పారెస్ట్ సిబ్బంది మరియు చాపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విష ద్రవం సేవించి వ్యక్తి ఆత్మహత్య



**కమలాపురం మేజర్‌న్యూస్ :** పాపాగ్ని పాత బ్రిడ్జి కింద సయ్యద్ రసూల్( 52) బుధవారం ఉదయం విష ద్రావం సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు వారి ఇచ్చిన సమాచారం మేరకు కడపకు చెందిన సయ్యద్ కమలాపురంలో తన కుమార్తె జై జబీన్ ఇంటికి వచ్చాడు బుధవారం పాపాగ్ని నది సమీపంలోని బ్రిడ్జి వద్ద ఉన్నానని అయితే విష ద్రావం సేవించానని తన కుమార్తెకు ఫోన్ చేసి తనను దేవుడు రమ్మంటున్నాడు తాను బ్రిడ్జి వద్ద ఉన్నానని మీ అమ్మను జాగ్రత్తగా చూసుకోమని చెప్పడంతో అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు కడప రిమ్స్ కు తీసుకు వెళ్లారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ సయ్యద్ రసూల్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు కమలాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు దీంతో ఎస్సై విద్యాసాగర్ కేసు నమోదు చేసి సిబ్బందిని రిమ్స్ కు పంపించినట్లు తెలిపారు.

## బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### ఏపీ మార్క్ ఫ్రెడ్ డైరెక్టర్ శశి భూషణ్ రెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఏపీ మార్క్ ఫ్రెడ్ డైరెక్టర్ శశి భూషణ్ రెడ్డి తెలిపారు గురువారం స్థానిక రామాలయంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో బిజెపి బలపడాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు మండల స్థాయి లీడర్లు గ్రామ స్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేసి బిజెపిని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన తెలిపారు కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలో ఉందని అన్ని రాష్ట్రాల అభివృద్ధి ధ్యేయంగా నిధులు కేటాయిస్తూ సమన్యాయం చేస్తుందన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా పివిఎన్ మాధవ్ జిల్లాలో పర్యటించనున్నారని రాయలసీమ జిల్లాలోని తిరుమల తొలిగడప కడప జిల్లాలో మొట్టమొదటిగా ఆయన ఈనెల 27వ న జిల్లా పర్యటనకు వస్తున్నారని అందులో భాగంగా ప్రతి మండల నుంచి కార్యకర్తలు వచ్చి పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాబోయే కాలంలో బిజెపిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బలోపేతం చేయాలని ఇందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు కేంద్రం నుండి జిల్లా అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల విచ్చించాలని ఇంకా అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు ఆయన పర్యటన వెంకటేశ్వరుని తొలిగడప దేవుని కడప నుండి ఈ శోభాయాత్ర ప్రారంభమవుతుందని శోభాయాత్రను ఎన్నటికీ మరిచిపోలేని విధంగా విజయవంతం చేయాలని కోరారు రాయలసీమ జిల్లాలలో దాదాపు ఆరు రోజులపాటు ఆయన పర్యటన ఉంటుందన్నారు అదేవిధంగా కేంద్రంలో బిజెపి నాయకత్వంలో రాష్ట్రంలోని జాతీయ రహదారులకు మహాదర్శ పట్టణం అన్నారు అందుకు అవసరమైన వేల కోట్ల రూపాయలు నిధులను కేటాయించిందని అదేవిధంగా బెంగళూరు విజయవాడ గ్రీన్ ఫీల్ హైవే పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు అదేవిధంగా ముద్దు నుంచి కడప వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో కూడా కేంద్రం సానుకూలంగా ఉందని త్వరలో సర్వరాయ సాగర్ పనులను కూడా పూర్తి చేస్తామన్నారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు బీరం శ్రీధర్ రెడ్డి సురేష్ కుమార్ రెడ్డి. మహిళా కార్యదర్శి ప్రశాంతి విజయ భాస్కర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## యువత రక్తదానంలో ముందుండాలి

### జేబీవీఎస్‌ది ప్రిజర్వర్ సేవా సమితి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప, అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకలు ఐదవ రోజు శ్రీహరి డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ జి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువతే దేశానికి బలమైతే, వారి చేత రక్తదానం లాంటి జీవదాన కార్యాలు జరిగితే అది సమాజానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అలా ఒక్క వ్యక్తి చేసిన రక్తదానం మూడు ప్రాణాలకు జీవం పోసే సామర్థ్యం కలిగి ఉందన్నారు. జేబీవీఎస్ వ్యవస్థాపకుడు అశోక్ మాట్లాడుతూ మనం చేసే ఈ రక్తదానం మన శరీరానికి ఆరోగ్యాన్ని రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది అని యువత ఈ విషయాన్ని తెలుసుకొని, ఏడాదిలో కనీసం మూడుసార్లు రక్తదానం చేయాలని కోరారు. కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ కోఆర్డినేటర్ ఆంజనేయులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను నెరవేర్చిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శంకర్ నారాయణ, గణేష్, ఎన్.సి.సి ఆఫీసర్ నిజాం, కళాశాల సిబ్బంది, జేబీవీఎస్ సంస్థ సభ్యులు, బృహద బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ సన్నీ, బెనర్జీ,హరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా గాలి చంద్ర ఎన్నిక




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )జిల్లా కార్యదర్శిగా గాలి చంద్ర ఎన్నికయ్యారు సిపిఐ కడప జిల్లా 25వ మహాసభలు బద్వేల్ పట్టణంలో 22 23 24వ తేదీలలో జరిగిన మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గాలి చంద్ర 1996 సంవత్సరంలో కమలా పురం డిగ్రీ చదువుతున్నప్పుడు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో క్రియాశీలకంగా పని చేసిన అనంతరం సిపిఐ కడప నగర కార్యదర్శిగా రైతు సంఘం పనిచేసే అనేక విద్యార్థి రైతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషిచే శారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతూ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం,కడప ఉక్కు పరిశ్రమ కోసం, పేదలకు ఇండ్లు ఇంటి స్థలాల కోసం, భూ అక్రమార్కులకు వ్యతిరేకంగా, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా 25వ మహాసభలో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాను కరువు రహితంగా మార్చడం కోసం పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలని, చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించడం కోసం కడప ఉక్కు పరిశ్రమతో పాటు స్థానికంగా ఖనిజాలు వనరుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ప్రతి పేదవారికి సొంత ఇంట్లో ఉండాలని భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని, సామాజిక ఆర్థిక న్యాయం సాధించడం కోసం క్రియాశీలక పాత్ర పోషిస్తానని తెలిపారు.

## 26,27 తేదీల్లో కడపలో వైద్యుల రిజిస్ట్రేషన్ కార్యక్రమం

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీలలో కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యుల రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, ఐఎంఏ కడప జిల్లా అధ్యక్షులు డాక్టర్ అర్జున్ కుమార్ అవ్వారు లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యువల్,రీ రిజిస్ట్రేషన్ ,ఎన్.ఓ.సి. జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వైద్యులకు ఈనెల 26,27 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నమోదు చేసుకున్న సేవలను అందిస్తామన్నారు. గతంలో ఈ సేవలు పొందేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విజయవాడకు వెళ్లాల్సి వచ్చేదని చెప్పారు. మొదటిసారిగా వైద్యుల వద్దకే మెడికల్ కౌన్సిల్ సిబ్బంది వచ్చి సంబంధిత సేవలను వైద్యులకు అందిస్తారని తెలిపారు. కావున వైద్యులు స్లాట్ బుక్ చేసుకుని అవసరమైన సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు.

## గురుమోహన్‌కి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు సభ్యులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింగసాని గురుమోహన్ ను వైయస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. విషయం తెలిసిన ఆ మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ సభ్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బద్వేల్ లోని గురుమోహన్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు నాయకుడికి మంచి భవిష్యత్ ఉంటుందని అందుకు నిదర్శనం సింగసాని గురుమోహన్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల వైస్ ప్రెసిడెంట్ చెన్ను రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, బండి వెంకటసుబ్బయ్య, సూరె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

### ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** నేడు (శుక్రవారం) నిర్వహించ తలపెట్టిన పోరుమామిళ్ల మండల సర్వసభ్య సమావేశం, పార్లమెంటు శీతాకాల సమావేశాల షెడ్యూల్ రావడం వల్ల వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి తెలిపారు. తిరిగి సమావేశం ఎప్పుడు నిర్వహించే తేదీని తెలియపరుస్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఎంపీటీసీ లు, సర్పంచులు, మరియు మండల స్థాయి అధికారులు గమనించవలెనని ఆయన తెలిపారు.

## ప్రతి మండలంలో.. సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్


(మొదటి పేజీ తరువాయి)




పనులను పరిశీలించి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణ ఎలా సాగుతోందని అడుగుతూ.. ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాలు నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న మెటీరియల్, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లాలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాళ్లను.. జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే.. జిల్లా కేంద్రంలోని కదా మున్సిపల్ మెయిన్స్ హైస్కూలులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ ద్వారా నగర పరిధిలోని పలు పాఠశాలలకు సరైన సమయమికొడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరా చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, డీఈవో శంశుద్దీన్, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంఇఓ, ఆయా పాఠశాలల హెచ్ఎం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మంది జూదర్లు అరెస్టు

### రూ.12900 నగదు స్వాధీనం

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని జువారి సిమెంట్ ఫ్యాక్టరీ నైరుతి వైపున కిలో మీటర్ దూరంలో పబ్లిక్ ప్రదేశం నందు జూదమాడుతున్న ఐదు మందిని అరెస్ట్ చేసినట్లు ఎర్రగుంట సిఐ నరేష్ బాబు తెలియజేశారు. వారి వద్ద నుంచి రూ.12900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఐదు మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యవదంతుందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని 21వ డివిజన్, సున్నపురాళ్ల పల్లెలో గురువారం సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, జరగబోయే అభివృద్ధి లక్ష్యాలను ఎమ్మెల్యే మాధవి ఇంటింటికి వెళ్లి ప్రజలకు విడమరచి వివరించి, సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. సంక్షేమ పథకాల ఫలాలు అందని వారికి అందేలా చేయడం తన బాధ్యత అన్నారు. ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చక్రధర్, అమర్నాథ్ రెడ్డి, బూత్ ఇంచార్జ్ నిశాంత్, గణపతి, సుబ్బరాయుడు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## బి.కోడూరులో డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమం

### సబ్ యూనిట్ అధికారి టి.నరసింహా రెడ్డి




**బద్వేల్ (బి కోడూర్) మేజర్‌న్యూస్:** బి కోడూరు మండలంప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో బి. కోడూరు ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు గురువారం డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డిరెడ్డి తెలిపారు. జూలై నెలలో జరుగుతున్న డెంగ్యూ మసోత్స వము గురించి, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు గురించి, దోమ కాటు వల్ల, కలుగు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే, ప్రజల అందరి భాగస్వామ్యంతో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించ గలమని తెలియచేసారు, సిహెచ్‌సి ఎ.బి. పుష్పాంజలి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకొని మందులు వాడాలని, అన్ని వసతులు మా దగ్గరే వున్నాయని, ఆర్.ఎం.పి డాక్టర్స్ దగ్గరికి పోవద్దనివారుతెలియచేశారు,.విద్యార్థులు జేజాతీయ కీటక జానీత వ్యాధులపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంబం పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. , హెల్త్ సూపెర్వైసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఎటువంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బి. కోడూరు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని, అన్ని రకాల మందులు మా దగ్గరే వున్నాయని అన్ని కూడ ఉచితమని ప్రజలకు తెలియ చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రమేష్ , సువర్ణ జ్యోతి, శేఖర్, ఉపాధ్యాయులు, ఎఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.

# గురుమోహన్‌ను సన్మానించిన మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సునీల్



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణానికి చెందిన మాజీ కుడా చైర్మన్ సింగసాని గురు మోహన్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంతో గురువారం సింగసాని గురుమోహన్‌ను బద్వేల్ పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలపాటి సునీల్ పూలమాల పట్టు శాలవతో ఆయనను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి సింగసాని గురుమోహన్ వైయస్సా ర్సీపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయ నపై నమ్మకముతో వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# చెన్నూరులో ఘనంగా రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు పడమటి వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 96వ అమ్మవారి జయంతి వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ,గణపతి పూజ, అమ్మవారికీ అభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల దర్శనం కోసం చౌడేశ్వరి దేవిని ప్రత్యేక అలంకరణ చేశారు. మధ్యాహ్నం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జయంతి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటల నుంచి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేస్తామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ జయప్రదం చేయండి


## జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి పిలుపు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రంలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈనెల 26న బి. మఠంలో జరిగే “బాబు షూరిటీ–మోసం గ్యారెంటీ” కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి వైయస్ ఎంపీ అవినాష్ రెడ్డి , వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్సీపీ మండల అధ్యక్షుడు రత్నకుమార్ యాదవ్,మాజీ సహకార సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి,సర్పంచులు పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి,వాక మల్ల అనంతరెడ్డి, భాస్కర్ రెడ్డి , ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పసుపులేటి రామయ్య,యువ నాయకులు పసుపులేటి వెంకటేష్, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బిజి వేముల మోహన్ రెడ్డి,బసిరెడ్డి దుగ్గిరెడ్డి, యల్లటూరు శివారెడ్డి, రామ గురువి రెడ్డి, యత్తపు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ మనోహర్, యూత్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, జోగయ్య, బండి సుబ్బరాజా, గురుమూర్తి, వివేక,నాగార్జున,సోమయ్య,మదిరెడ్డి పల్లె రమణారెడ్డి,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి అనుమతులు లేకుండా వందల టన్నుల బేరైటీస్ అక్రమ రవాణా

## లిఖితపూర్వకంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూడ్ :** వేముల, వేంపల్లి మండలాల్లో జరుగుతున్న అక్రమ ముగ్గురాయి (బైరటీస్) మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని కోరుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లిఖితపూర్వకంగా తన లెటర్ హెడ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా, వేముల, వేంపల్లి మండలాల్లో అపారమైన ముగ్గురాయి (బైరటీస్) నిలు వలు ఉన్నాయి. బ్రిటిష్ కాలం నాటి నుంచి ఇక్కడ కొందరికి మైనింగ్ అను మతులు ఉండేవి. అవన్నీ కూడా కాలపరిమితి ముగియడం జరిగింది. వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వీటిలో కొందరు ఎలాంటి అనుమతులు లేకున్నా ఖనిజాన్ని వెలికితీసి అక్రమంగా కోట్లు గడిస్తున్నారు. అలాగే ఎలాంటి భద్రత ప్రమాణాలు లేకుండా చేస్తున్నందున ప్రమాదాలు జరిగి వాటిలో పనిచేసే కార్మి కులు చనిపోవడం జరుగుతోంది. మనుషులు చనిపోయినా, పోలీస్ స్టేషన్లను మేనేజ్ చేసుకుని, ఎలాంటి కేసులు లేకుండా బయటపడుతున్నారు. అలాగే అక్రమంగా బ్లాస్టింగ్ పేలుడు పదార్థాలను తెచ్చి వీటిలో వినియోగిస్తున్నారు. దీని వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ముగ్గురాయి అక్రమత త్రవ్వ కాలను అరికట్టమని సాక్షాత్తు మీరే స్వయంగా అధికార యంత్రాంగానికి ఆదే శించినా, ఏ మాత్రం చర్యలు తీసుకోకపోగా, వారికి మరింత అండగా నిలిచి ఖనిజ రవాణాను కొందరు అధికారులు దగ్గరుండి జరిపిస్తున్నారుఅని పేర్కొన్నారు. వేముల మండలం, గొందిపల్లి గ్రామం సర్వేనెంబర్ 275లో 705.43 ఎకరాలలో కృష్ణప్ప యాజ్ బెస్ట్ అండ్ బే కంపెనీకి గతంలో అనుమతులు ఉండేవి. ప్రస్తుతం ఎలాంటి లీజులు లేవు. లీజు రెన్యువల్ కాలేదు. అలాగే ప్రభుత్వానికి సదరు కంపెనీ దాదాపు 6 కోట్ల రూపాయలు బకాయి ఉన్నది. అయినప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు దౌర్జన్యంగా 275 సర్వే నెంబర్ ఏరియాలో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. అక్కడి నుంచి ప్రతి దినం 100 టన్నులు ఖనిజాన్ని వెలికితీస్తున్నారు. టన్ను 30 నుంచి 35 వేలకు అమ్ముకుంటున్నారు. ఎలాంటి పర్మిట్లు లేకుండా ఖనిజా న్ని అక్రమంగా రవాణా చేసి, కడపలో ఉన్న మిల్లుల వారికి అమ్ముకుంటు న్నారు అని ఈ అక్రమ రవాణాలను అరికట్టే విధంగా చర్యలుచేపట్టాలని సీఎం దృష్టికి తీసుకెళుతున్నట్టు వెల్లడించారు.

# స్నేహ జ్యోతి గ్రూపు సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయాలి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని కొండపేట గ్రామం చెందిన స్నేహ జ్యోతి గ్రూపు సభ్యులకు బ్యాంకు రుణం చెల్లించిన కూడా బ్యాంకు రుణాలు మంజూరు చేయలేదని, గ్రూప్ లీడర్ సునీత, లత, మరియు సభ్యులందరూ కలసి సీసీ విజయ కుమారి వద్దకు వచ్చి వారి సమస్యను తెలిపారు. విషయం తెలుసుకున్న సీసీ మాట్లాడుతూ, ఇటీవల మండలంలో డ్వాక్రా సభ్యుల గ్రూపులను “ఉల్లాస్ సర్వే” కొంతమందితో చేపించారు. ఆ సర్వేలో డ్వాక్రా మహిళలకు శ్రీనిధి , సి ఎ ఎఫ్ , ఉన్నతి, బ్యాంకు లింకేజీ, ద్వారా రుణాలు పొందే వారిని గుర్తించి వారికి ఆన్లైన్ సిస్టం ద్వారా గ్రూపును పంపించడం జరిగింది. అందులో స్నేహ జ్యోతి గ్రూపు వారికి బ్యాంకు లింకేజీ ఆప్షన్ లో లేకపోవడంతో ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు రావేమో! అనే ఉద్దేశంతో కొన్ని గ్రూపులలో అనుమానాలు తలెత్తి, మండల వెలుగు ఏపీఎం ద్వారా పి.డి .దగ్గరికి వెళ్లి వచ్చారని ఆమె అన్నారు. పై స్థాయిలో జరిగిన దానికి ఎవరు ఏమి చేయలేమని, గ్రూపులో సభ్యులకు, ఉన్నతి, శ్రీనిధి , లోను ఎలిజిబుల్ అవుతుందని, మీరు లోన్లు తీసుకోవచ్చున్నారు. అందుకు వారు ఒప్పుకోవటం లేదు. మాకు బ్యాంకు లింకేజీ రుణాలు పది రోజుల లోపల వచ్చేటట్లు చూడాలని వారు సీసీకి విన్నవించారు. ఎలాంటి అప్పు లేని మా గ్రూప్ కు బ్యాంకు ద్వారా డ్వాక్రా రుణాలు ఎందుకివ్వరని వారు బాధను వ్యక్తం చేశారు. కొత్త సిస్టం బ్యాంకులో తయారైందని మొబైల్ ద్వారా,ఫేస్ యాప్, మరియు బయోమెట్రిక్ ద్వారా లోన్లు ఇస్తారో లేదో వేచి చూడాలి.

# ల్యాండ్ పార్సల్ మ్యాప్‌పై రెవెన్యూ డివిజనల్ అధికారిసమీక్ష సమావేశం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం పరిధిలోనిల్యాండ్ పార్సల్ మ్యాప్ పై రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు సమావేశాన్ని నిర్వహించారు. జాయింట్ ఎల్‌పిఎంలకు సంబంధించి సమీక్ష సమావేశం బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి ఏ. చంద్రమోహన్ అధ్యక్షత సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో డివిజన్ పరిధిలో 9 మండలాలకు సంబంధించిన తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్లు, మండల సర్వేయర్లు మరియు విలేజ్ సర్వేయర్లు సమావేశంలోపాల్గొన్నారు.


# పకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకం

## ఏడిఏ నరసింహారెడ్డి




**కమలాపురం మేజర్‌న్యూస్:** పకృతి వ్యవసాయంతో రైతులకు లావదాయకమని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు గురువారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన సదస్సు కమలాపురం వ్యవసాయడివిజన్ పరిధిలో కమలాపురం, వల్లూరు మండలాలకు సంబంధించిన రైతు సేవా కేంద్ర సిబ్బందికి సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మరియు డిపిఎం, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజుల శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఈవిసి విజయ్ కుమార్ వర్చువల్ మీటింగ్ ద్వారా ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను ప్రాముఖ్యతను, (సైన్స్ బిహైండ్ నేచురల్ ఫామింగ్) పై అవగాహన కల్పించారు. అనంతరం ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం యొక్క సార్వత్రిక సూత్రాల గురించి తెలుసుకోవాలన్నారు పకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తే అధిక లాభాలు వస్తాయని భూమి కూడా సర్వంతంగా మారుతుందని పంటలకు అధిక పోషకాలు అందుతాయని ఆయన తెలిపారు రసాయన ఎరువులను అధిక శాతంగా వాడడం వలన భూమి సారవంతం కోల్పోయి పోషకాలు కూడా తగ్గుతాయి అన్నారు చాలా మంది రైతులు అవసరానికి మించి ఎరువులు వాడుతున్నారని దానివలన పంటలకు అధిక నష్టం వాటిల్లుతుందన్నారు వ్యవసాయ సిబ్బంది సూచనలు మేరకే ఎరువులు వాడాలని రైతులకు తెరపాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు అదేవిధంగా ఘనా ద్రవ జీవామృతాల గురించి కషాయాల గురించి త్రీ మంత్స్ డ్రై సోయింగ్ పద్ధతిని, ఎటిఎం, ఏ గ్రేడ్ మోడల్ గురించి వివరించ మన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, ఎస్ వి ప్రవీణ్ కుమార్, ఎడీపీఎం, వై వసంత కుమారి,మండల వ్యవసాయ అధికారులు సరస్వతి, కిరణ్ కుమార్ రెడ్డి,, శ్యాంబాబు ఏడిఏ (డిఆర్‌సి), అశోక్ రెడ్డి, వ్యవసాయ అధికారి సుచిత్ర, ఏపీసీన్ అఫ్ సిబ్బంది కె వెంకటరామిరెడ్డి, ప్రసాద్, లతాకుమారి, వినయ్ శ్రీ కమలాపురం, వల్లూరు మండలం రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.


# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు 71 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 74,23,000 రూపాయల మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ఆరోగ్య శ్రీ వర్తించని జబ్బులకు పేదలకు సహాయంగా నిలిచేందుకోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురివిరెడ్డి, తలారి పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

### అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ బజార్లో కొలువై ఉన్న రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమానం గణపతి పూజ నవగ్రహ పూజ అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శన మిచ్చారు. వాటిలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం 10 గంటలకు ఉత్సవ విగ్రహం ఆలయ ప్రాంగణంలో ప్రదక్షణ కార్యక్రమాలను జ్యోతులను భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వ హకులు ఏర్పాటుచేసిన ప్రత్యేక గణనాధుని రూపంలో లడ్డును తయారు చేసి అమ్మవారికి సమర్పించి వేలంపాట నిర్వహించారు. మధ్యాహ్నం భక్తు లందరికీ ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద్ కార్య క్ర మాలను ఆలయ నిర్వహకులు భక్తుల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యరీత్యా నాణ్యమైన వస్తువులు ఉపయోగించండి

### ప్లాస్టిక్ మహమ్మారిని తరిమేయండి - మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని టీ కాఫీ స్టాళ్లల్లో ప్రజా ఆరోగ్యరీత్యా నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని షాపుల యజమానుదారులకు మున్సిపల్ కమిషనర్ రాముడు సూచనలు సలహాలు అందిస్తూ, ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి.రాముడు వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలతో కలిసి గురువారం కూడా ఉదయం పలు టీ మరియు కాఫీ షాపులను తనిఖీ చేశారు. నాణ్యమైన ఐ.ఎస్. ఐ.మార్క్ కలిగిన టి మరియు కాఫీ పొడులనే వాడాలని షాపు యజమానులకు సూచించారు. అంతేకాక టీ షాపుల యందు పేపర్ గ్లాస్ లను ఉపగించరాదు అన్నారు. అనంతరం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు కిరాణా షాపులు యందు తనకీ చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది దుకాణదారుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ కార్యాలయంలో సాయి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారెడ్డి లతా



**పులివెందుల మేజర్‌న్యూస్:** పసుపు సైనికుడు బీటెక్ రవి అనుచరడు సాయి కృష్ణా రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మారెడ్డి లత రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలను, కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మా రెడ్డి లతారెడ్డి కేక్ కట్ చేసి స్థాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపు తూ భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆశీర్వదించారు. తెలుగు తమ్ముళ్లు సోదరులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి పైప్ లైన్ పైన ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు..!

**పైపులైనుపై నిర్మాణాన్ని నిలిపివేయించిన మున్సిపల్ కమిషనర్..**
**మంచినీటి సమస్యలు వచ్చినప్పుడు నిర్మాణాలు చేపట్టడం వల్లమరమ్మతులు చేయాలంటే ఆటంకం..**
**బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి..**



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోనితొట్టిగారి పల్లె సమీపంలోబ్రహ్మం సాగర్ నుండి వచ్చే మెయిన్ పైపులైన్ పైన నేషనల్ హైవే సిబ్బంది మెయిన్ డ్రైన్ కట్టడాలు నిర్మిస్తున్నట్లు సమాచారం రావడంతో మున్సిపల్ కమిషనర్ నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి గా నేషనల్ హైవే సిబ్బంది బ్రహ్మ సాగర్ మెయిన్ పైప్ లైన్ మీద నిర్మాణలు జరుగుతుండగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ మునిసిపాలిటీ పైప్ లైన్ మీద ఎలాంటి కట్టడాలు చేపట్టారాదని నేషనల్ హైవే నిర్మాణం చేసే అధికారులకు మరియు కాంట్రాక్టర్ లతో అలైన్మెంట్ మార్చుకోవాలని ఆయన నేను పైప్ లైన్ పైనిర్మాణం చేయబడుతున్న కట్టడాలు సిబ్బందికి తక్షణమే నిలిపి వేయాలని మునిసిపల్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బద్వేల్ మున్సిపాలిటీలోని ప్రజలకు మంచినీరు అందించేందుకు బ్రహ్మంగారిమఠం లోని బ్రహ్మ సాగర్ నుంచి లైన్ ద్వారా నీటిని అందిస్తున్నామని అలాంటి బ్రహ్మ సాగర్ నుంచి వచ్చే మెయిన్ పైప్ లైన్ పైన నిర్మాణాలు ఉండటం వలన రానున్న రోజులలో ఏవైనా సమస్యలు వస్తేనిర్మాణాలు చేపట్టిన ప్రదేశాలలో పైపులైన్లు మరమ్మత్తులు చేయుటకు నిర్మాణాలు ఆటంకంకలుగుతుందన్నారు. అదేవిధంగా తొట్టిగారిపల్లె నుండి వచ్చు డ్రైనేజ్ నీటిని నేషనల్ హైవే డ్రైనేజీలో కలిపేలా చూడాలని హైవే సిబ్బందిని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి మాత జయంతి మహోత్సవం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** శ్రీ చౌడేశ్వరి మాత జయంతి వేడుకలు మండల పరిధిలోని ఎర్రగుంట్ల నిడుజివ్వి గ్రామాలలో ఆయా శ్రీ చౌడేశ్వరి దేవస్థానంల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శ్రీ చౌడేశ్వరి తల్లి మూలవిరాట్ ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మించారు. నిడిజీవ్వి గ్రామంలో కార్మిక సంఘాల నాయకుడు ఎంవి రమణారెడ్డి శ్రీ చౌడేశ్వరి తల్లిని దర్శించుకొని వివిధ అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం కోలాట బృందం, గీతాలాపన చెక్కభజనలతో శ్రీ చౌడేశ్వరి మాత జయంతి వేడుకలు అత్య ంత ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## 10వ తరగతి విద్యార్థులకు నేడు హ్యాండ్ బుక్స్ పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు వద్ది నరసింహులు, ప్రధాన కార్యదర్శి వద్ది నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, కడప డీఎస్పీ అవ్వారు వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, డివైఈఓ మీనాక్షి, ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి, రాజుపాలెం ఎంఈఓ రామస్వామి రెడ్డి పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదివే విద్యార్థులకు ఉచిత హ్యాండ్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తామని అన్నారు.

# ఓం చౌడేశ్వరీ జగన్మాత పాహిమాం...

**ప్రొద్దుటూరు లో ఘనంగా చౌడేశ్వరీ అమ్మవారి జన్మదినం వేడుకలు - పెద్ద ఎత్తున దర్శించుకున్న భక్తులు**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఓం చౌడేశ్వరీ.. జగన్మాత... పాహిమాం... అంటూ ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయాలు మార్మోగాయి. గురువారం ఆషాడమాస అమావాస్య చౌడేశ్వరీ అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని రామేశ్వరం మోరీల వద్ద, వసంతపేట, వినాయక నగర్, ఆర్ట్స్ కళాశాల రోడ్డు, పప్పుల బజార్ రోడ్డు, విజయనగరం వీధి, థర్మల్ రోడ్డులోని అష్టభుజ మహా చౌడేశ్వరి, సుబ్బిరెడ్డి కొట్టాలు, మేదరవీధిలోని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి, సూపర్ బజార్ రోడ్డు, హనుమాన్ నగర్ ఆలయాలతో పాటు పట్టణ, మండల పరిధిలోని పలు చౌడేశ్వరి దేవి ఆలయాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే ఆలయాలలో అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు విశేష పూజలు, పుష్పాలంకరణ, ప్రత్యేక సెట్టింగ్ లు ఏర్పాటు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా మధ్యాహ్నం అన్న ప్రసాదం అందజేశారు. సాయంత్రం అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాంగపేట చౌడేశ్వరీ అమ్మవారి ఆలయం నుండి ర్యాలీ కోలాటం తో వేడుక నిర్వహించారు.

### అమ్మవార్ల ను దర్శించుకున్న ప్రముఖులు

కాగా చౌడేశ్వరీ అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాల (చౌడేశ్వరి నగర్), శ్రీరామ్ నగర్, సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారిని గురువారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, అమర్ నాథ్ సింగ్, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ దస్తగిరి రెడ్డి, మోతుకూరి వెంకట సుబ్బయ్య,



మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చౌడం వెంకటకొండయ్య, ఇట్టే సునీల్, పల్లా సురేష్, సిద్దయ్య, గంజికుంట ఆంజనేయులు, సోమా తిరుమల నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి

చౌడేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని పలు ఆలయాలలో అమ్మవారిని దర్శించుకుని, పూజా కార్యక్రమాలలో మునిసిపల్ వైస్-చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు రామచంద్ర రెడ్డి, యువ నాయకులు గర్షపాటి వంశీ పాల్గొన్నారు.

### టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్

సుబ్బిరెడ్డి కొట్టలలోని చౌడేశ్వరి అమ్మవారిని గురువారం అమ్మవారి జన్మదినం సందర్భంగా ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఆధునిక కవుల్లో మేటి..

## కవి కోకిల "గుర్రం జాషువా"..! - జిల్లా రచయితల సంఘం జాషువాకు నివాళులు

కడప టౌన్ మేజర్‌న్యూస్: నా జీవితం వడగాల్పు అయినా నా కవిత్వం వెన్నెల వెలుగని, పేదరికం,అస్పృశ్యతే నా గురువులని గుర్రం జాషువా చాటి చెప్పారని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు.కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో గురువారం వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు జాషువా 54 వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. మొదట జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ అసమ సమాజం బాకులు కుమ్మినప్పుడు, అంటరానితనం విషాదం చిమ్మినపుడు ఎవరికైనా జాషువా గుర్తుకొస్తారన్నారు. ఆధునిక కవుల్లో జాషువా తర్వాతే ఎవరైనా ఎన్నదగిన వారని చెప్పారు.దుర్భర దారిద్ర్యం వెంటాడినప్పుడు, వేదన గుండెల్లో కుతకుత ఉడికినప్పుడు జాషువా రాసిన గబ్బిలం, ఫిరదౌసి కావ్యాలు జ్ఞాపకం వస్తాయని తెలిపారు. జాషువా మూఢాచారాలపై తిరుగుబాటు చేశారని, కళకు కులాలున్నాయా అని నాటి సమాజాన్ని ప్రశ్నించారన్నారు. ఆయనకు ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు అందుకున్నారని, తెలుగు సాహితీ గగనంలో ఉవ్వెత్తున ఎగిరేసిన విశ్వ మానవుడు జాషువా అని అన్నారు. తిరుపతి వెంకట కవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ల వెంకట శాస్త్రి జాషువా కాలికి గండ పెండేరం తొడిగారని, దాన్ని జాషువా అత్యున్నత పురస్కారంగా భావించారన్నారు. కళా ప్రపూర్ణ, కవితా విశారద, కవి కోకిల,కవి దిగ్గజ,



విశ్వకవి సామ్రాట్,నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ బిరుదులు,సత్కారాలతో పాటు భారత ప్రభుత్వం పద్మభూషణ్ సత్కరించిందని వివరించారు.ఆయన 36 గ్రంథాలే కాకుండా మరెన్నో ఖండ కావ్యాలు రచించారని, హరిశ్చంద్ర నాటకంలో కాటిసీను పద్యాలు అజరామరమైన కీర్తిని సంపాదించాయన్నారు. రాజు జీవించే రాతి విగ్రహములందు- సుకవి జీవించే ప్రజల నాలుకల యందు అనే పద్యం ద్వారా జాషువా కవులకు సముచిత స్థానం కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో రంగస్థల నటులు ప్రకాష్, దేవరశెట్టి గంగయ్య హరిశ్చంద్ర కాటిసీనులో జాషువా రాసిన పద్యాలను అద్భుతంగా ఆలపించారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు మాలెపాటి సత్యనారాయణ, హార్మోనిస్టు రామ లింగయ్య, కళాకారులు బాల గంగయ్య, గడికోట రెడ్డయ్య పాల్గొన్నారు

## ఎస్ కె ఆర్ & ఎస్ కె ఆర్ (కోటి రెడ్డి) మహిళ కళాశాలలో ప్లాస్టిక్ రహిత క్రాఫ్ట్స్ కాంపిటీషన్




స్థానిక కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల కడపలో డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత క్రాఫ్ట్ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాషా గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో కళాశాలలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగి౦దని తెలిపారు. ఇందులో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ బాటని ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా అందమైన అలంకరణకు ఉపయోగించే వివిధ రకాల క్రాఫ్ట్ కాంపిటీషన్ను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థిని పాల్గొని చక్కటి అందమైన క్రాఫ్ట్ తయారు చేశారన్నారు ప్రిన్సిపాల్ గారు వీరందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స.న కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. బోటని చదువుతున్న ప్రతి విద్యార్థిని ఒక క్రాఫ్టు కాంపిటీషన్లో ప్రదర్శించటం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో ఉత్తమమైన మూడింటిని ఎన్నుకొని ఆగస్టు 15 న బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. తర్వాత ఎన్ ఆర్ సి కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రాఫ్ట్ కాంపిటీషన్లో విద్యార్థినులు చక్కటి ప్రతిభను కనపర్చారని తెలిపారు. అనంతరం ఐ ఎ సి కోఆర్డినేటర్ కృష్ణవేణి మాట్లాడుతూ బోటనీ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని కార్యక్రమాలలో ముందు ఉంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో బాటని అధ్యాపకులు నాగత్నమ్మ, అనురాధ పాల్గొన్నారు.

## ఇంకెప్పుడూ అన్నదాత సుఖీభవ అమలు?

### - రైతుల గోడు పట్టని ప్రభుత్వాలు

### - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి పార్టీలు చెప్పిన హామీ అయిన అన్నదాత సుఖీభవ పథకం అమలు ఇంకెప్పుడు? అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ప్రశ్నిం చారు. గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభు త్వాలకు రైతుల బాధలు, వీరి గోడు ఏ మాత్రం పట్టడం లేదని ధ్వజ మెత్తారు. మిర్చి, పొగాకు, మామిడి, చీనీ, పసుపు తదితర ఏ పంటలకు గిట్టుబాటు ధర లేదని, అసలు కొనేవారే లేరని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల బీమా ప్రీమియం పెంచారని, బీమా పథకం అమలు కావడం లేదన్నారు. ఇన్పుట్ సబ్సిడీ కూడా అందడం లేదని, యూరియా కొరత తీవ్రంగా ఉందని, కాంప్లెక్స్ ఎరువుల ధరలు అమాంతంగా పెరిగాయని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రైతుకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు ప్రగల్బాలు పలికారని, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా 20 పైసల సాయం కూడా చేయలేదన్నారు. పెండింగ్ బకాయిలు, అన్నదాత సుఖీభవ పథకం నిధులను విడుదల చేయాలని, రసాయన ఎరువుల ధరలు తగ్గించాలని, యూరియా కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా పెద్దులపల్లి ప్రభాకర్ ఎన్నిక



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: ఈనెల 22 23 తేదీల్లో బద్వేల్ లో జరిగిన 25వ జిల్లా మహా సభల్లో బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన పెద్ద లపల్లి ప్రభాకర్‌ను సిపిఐ జిల్లా సమితి సభ్య లుగా ఎన్ను కున్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లా డుతూ .బ్రహ్మం గారి మఠం మండలంలో ప్రజా సమ స్యల పట్ల నిరం తర పోరాటాలు, స్థానిక సమ స్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం లో మరి యు మండలం లో భూ కబ్జాలపై అధికారులు ఉక్కుపాదం మోపాలని అయ న అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన భూకబ్జాలు ఆగడం లేదని కొత్త గా వచ్చిన తహసీల్దారు భూకబ్జాలపై ప్రత్యేక దృష్టి పెట్టి భూకబ్జాలను అరి కట్టాలని అయన పేర్కొన్నారు. భూకబ్జాదారులు ప్రభుత్వ, ఇనాం, దేవా దాయ భూ ములను సైతం వదలకుండా కబ్జా చేస్తున్నారని, ఈ కబ్జాలకు రెవిన్యూ కార్యాలయ సిబ్బంది కనుసన్నల్లో జరుగుతు న్నాయని, వంకలు సైతం ఆక్రమి స్తున్నారని, కబ్జాకు గురైన భూములను ఒక్కొక్కటిగా స్వాదీనం చేసుకొని భూమి లేని పేదలకు కుటుంబానికి 2 ఎకరాల భూమి మంజూరు చేయాల నీ అయన డిమాండ్ చేసారు. లేని పక్షం లో మండల వ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించి ఆందోళనలు నిర్వహిస్తామని అయన హెచ్చరించారు.

## అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### అర్బన్ సిఐ చాంద్ బాషా



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని పులివెందుల అర్బన్ సిఐ చాంద్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల అర్బన్ సీఐ చాంద్ భాష గురువారం తన కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారికి కఠిన చర్యలు తప్పని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని హెచ్చరిస్తూ, ప్రజల రక్షణ తన కర్తవ్యం భావిస్తూ పనిచేస్తానని, ఎవరికి ఏ ఆపద వచ్చినా తనను పోలీస్ స్టేషన్ వద్ద సంప్రదించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కాన్పుల సమయంలో108 వాహనము ఉపయోగించుకొన వలెను..!

### ప్రభుత్వ ఆస్పత్రులందే ప్రసవాలు జరగాలి - డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి,బి వెంగయ్య

బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్: తల్లి కాన్పుల సమయంలో108 వాహనము ఉపయోగించుకొన వలెనుఅని అదేవిధంగాప్రభుత్వ ఆస్పత్రులందే ప్రసవాలు జరగాలి అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి,బి వెంగయ్య తెలిపారు. గురువారం బద్వేల్ మండలం తొట్టి గారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుండం రాజు పల్లి నందు లింగ నిర్ధారణ చట్టంపై గర్భిణీ స్త్రీలకు మరియు గుండం రాజు పల్లె ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టము 1994లో ప్రవేశపెట్టడం అయినది ఈ చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీలు ఎవరైనా స్కాన్ సెంటర్ నందు ఆబిడ్డని మగ బిడ్డని లింగ నిర్ధారణ చేస్తే అదిగిన వారికి ప్రోత్సహించే వారికి ప్రైవేట్ హాస్పిటల్ స్కాన్ సెంటర్లో తెలియజేసిన డాక్టర్లకు శిక్ష అర్హులని అదేవిధంగా జరిమానా విధించబడినది పేర్కొనడమైనది. అదేవిధంగా ఆడైనా మగైనా ఇద్దరు సమానులని ప్రభుత్వం బాలికలకు ప్రత్యేక కార్యక్రమంలో రైనా ఆడపిల్ల సంరక్షణ ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లల సంరక్షణ కొరకు దిశా చట్టాలు మొదలగుకార్యక్రమంలో ప్రవేశపెట్టడమైనది ఈ సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకొని ఆడపిల్లలను రక్షించి బాలికల నిష్పత్తి పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది,అదే విధంగా గర్భస్రావాలు ఇల్లీగల్ గా చేసినట్లే చట్ట బద్ధంగా చర్యలు తీసుకొనబడునని అటువంటి హాస్పిటల్లో పై అధికారులకు తెలియజేసి సీజ్ చేయబడును, కావున పై కార్యక్రమంలో అన్ని



తెలుసుకొని గర్భంలోనే ఆడపిల్లను తీసివేయకూడదు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది ఏదైనా అత్యవసర సమయంలో మరియు గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులు, అత్యవసర సమయాలలో 108 వాహనం ఉపయోగించుకొని ఆస్పత్రులో కాన్పులు జరగాలి, ఇంటి వద్ద కాన్పులు అతి ప్రమాదకరము కావున ప్రతి గర్భిణీ స్త్రీ గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయితే జననీ సురక్ష యోజన కింద వెయ్యి రూపాయలు డబ్బులు ఉచిత రవాణా ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు చేయబడును అని తెలియజేయడమైనది, అదేవిధంగా గ్రామం నందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలంలో వచ్చు జబ్బులు నివారణ కొరకు తోడ్పడుదురని తెలియజేయడమైనది ఈ కార్యక్రమం నందు సచివాలయం మహిళా పోలీసు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం అంగన్వాడి,ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లోభాగంగా ఉదయాస్తమన స్వామి వారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళ హారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకా రంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనం తరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమితి సభ్యులుగా గుడిమే సునీల్ కుమార్



**కలసపాడు మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25 వ జిల్లా మహాసభల సందర్భంగా బద్వేల్ పట్టణంలో ఘనంగా జరిగిన జిల్లా మహా సభలను విజయ వంతం చేసిన సందర్భంగా గుడిమే సునీల్ కుమార్ అను నన్ను నూతనంగా జిల్లా సమితి సభ్యులుగా ఎన్నిక చేసిన శుభ వేళ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య కు. జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర కు... జిల్లా కార్యవర్గ సభ్యులందరకి.హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తూ, కలసపాడు మండల ప్రజలకు. సీపీఐ నాయకులకు,కార్య కర్తలకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పేద బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల కోసం, కర్షకుల కోసం.. ఊపిరి ఉన్నంతవరకు సిపిఐ పార్టీ లోని పనిచేస్తానని,తన పై నమ్మకం తో నన్ను జిల్లా సమితి సభ్యులుగా నియ మించిన పెద్దలకు శ్రేయోభిలాషులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## శివానగర్ పూసలవాడ వార్డులో పి4 గ్రామసభలు

### మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి.



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్ మరియు పూసలవాడ లో పీ 4 పైన వార్డ్ సభలు గురువారం నిర్వహిం చడం జరిగినది మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు .ఈ సమావేశానికి గౌరవ ప్రజా ప్రతినిధులు మునిసిపల్ కమీషనర్ సచివాల యం సిబ్బంది , మెప్మా సిబ్బంది మరియు ప్రజలు హాజరయ్యారుఈ సందర్భ ంగా కమీషనర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ పీ-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమన్నారు .ధనవంతులుగా ఉన్నవారుఉన్న ఫ్యామిలీలు అట్టడుగున ఉన్న కుటుంబాలను అన్ని విధాల సహకారం అందించేందుకు సహాయ పడగలను సపోర్టుగా ఈ కార్యక్రమ ఉద్దేశంఅన్నారు.అర్హత కలిగి అర్హుల లిస్ట్ లో లేకుంటే నమోదు చేసుకొనుటకు సచివాలయం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవచ్చు అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుండి తొలగించుకో వచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వార్డులోని కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మున్సి పల్ అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అన్నిదానాలలో అన్నదానం మిన్న

### హిమవర్షిణి ఫౌండేషన్ గుండ్లకొండ రవి



**కడప టౌన్ మేజర్‌న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు గుండ్లకొండ రవి అన్నారు. గురువారం అమావాస్య ను పురస్కరించుకుని గుప్తదాత విన్నపం మేరకు హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీ దగ్గర ఉండే ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు నిరాశ్రయులకు,వృద్ధులకు అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు దాతల సహకారంతో వందలాది అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, వేలాది మంది ఆకలి తీర్చామని తెలిపారు. తమ సంస్థ నిర్వహించే కార్యక్ర మాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న దాతలు, ఫౌండేషన్ సభ్యులకు ధన్య వాదాలు తెలిపారు. తమకు రుచికరమైన భోజనాన్ని అందించిన హిమ వర్షిని ఫౌండేషన్ నిర్వాహకులకు వృద్ధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు పుట్టా పురుషోత్తం,రెడ్డి లక్ష్మణ్, టైలర్ రవి ప్రేమాలయ ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# మత్తు రహిత భారతావని నిర్మిద్దాం

### మత్తు పదార్ధాలు మానవాళి మనుగడ కి పెను ప్రమాదం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి

### - డ్రగ్స్ వాడకం అవయవాల పై ప్రభావం డాక్టర్ శరణ్య - మత్తు పదార్థాల గురించి చర్చిద్దాం ప్రిన్సిపల్ శ్రీనివాసులు

**పులివెందుల మేజర్‌న్యూస్:** మత్తు పదార్ధాల వాడకం మానవాళి మనుగడకి పెను ప్రమాదం గా ఈ డ్రగ్స్ పెనుభూతం లా వెంటాడుతు న్నాయని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మత్తు పదార్ధాల నివారణ పై స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థిని లకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి మాట్లా డుతూ ప్రస్తుత సమాజం లో ప్రజా జీవన శైలి లో ఎన్నో మార్పులు చేరువయ్యాయని, అందులో మంచి కంటే చెడు ప్రభావం ఎక్కువ అవుతోంది అని అందులో గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు మానవాళిని పెనుభూతం లా వెంటాడుతూ ఉన్నాయని, వీటిని ఎక్కడికక్కడ అరికట్టాలి అంటే ప్రజా సహకారం తప్పనిసరి అని ప్రజల సహకారం తో మత్తు పదార్ధాలు నివారణ సులువు అవుతుంది అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు,సీఐ చెన్నారెడ్డి, డాక్టర్ శరణ్య,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య మాట్లాడుతూ ధూమపాణం, మద్యపానం, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్ధాలు,మాదక ద్రవ్యాలు మోతాదు కి మించి వాడకంతో జ్ఞాపక శక్తి తగ్గడం, అనారోగ్యానికి గురి కావడం,అవయవాలు దెబ్బ తినడం లాంటి సంఘటనలతో కుటుంబం లో




ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినడం తో పాటు సమాజం లో కోల్పోతున్న గౌరవం తదితర విషయాలు క్షుణ్ణం గా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను అరికట్టే బృహత్కార్యం లో విద్యార్థుల పాత్ర కీలకం కావున విద్యార్థులు ప్రచార రథాలు గా వ్యవహరించి మత్తు రహిత సమాజమే ధ్యేయంగా, బాధ్యత గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్య క్షులు రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణ చర్యల్లో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ,అనిత ఈగల్ క్లబ్ కో ఆర్డినేటర్ లు అనిత, షీలా అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలి.

### జిల్లా ఆరోగ్య ఉప వైద్యాధికారి.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏఎన్ఎం మరియు ఎం ఎల్ హెచ్ పి లకు గురువారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావే శానికి ఉప జిల్లా ఆరోగ్య వైద్యధికారి డాక్టర్ మల్లేష్ హాజరై సిబ్బంది పని తీరు పై సమీక్ష జరిపారు. ముఖ్యం గా గర్భిణీ స్త్రీలను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలనీ ఆదేశించారు. అలాగే వర్షం కాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పి హెచ్ సి లోని ల్యాబ్ మరియు ఫార్మసీ ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేరీ ఎల్సా, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారి రఘురాములు, ఏఎన్ఎం లు మరియు ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా ప్రసాద్ రెడ్డి.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని పంచాయితీ కార్యదర్శులు తమ నూతన కార్యవర్గాన్ని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరి గిన సమావేశంలో రంగసముద్రం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డిని అధ్య క్షుడిగా, గౌరవ అధ్యక్షులుగా పోరుమామిళ్ల కార్యదర్శి ఆర్ సి ఓబు లేసు లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా రవీంద్రారెడ్డి, ఉపాధ్య క్షులుగా సరిత, వెంకట సురేంద్ర, కార్యదర్శులుగా హరికృష్ణ, సంజీవరెడ్డి లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి అభినందించారు. పంచాయతీ కార్యదర్శుల విధుల్లో ఎదుర్కొం టున్న ఇబ్బం దులు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యవర్గం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో మండలములోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురండి

### - సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లతో సమావేశం - ఎంపీడీవో రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని 15 గ్రామ సచివాల యంలోని గ్రామాలలో సమస్యలను తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని మండల సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లతో మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ లు, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ రమేష్ బాబులతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ గృహాలు పూర్తి కాకుండా మిగిలిపోయిన వాటిని గుర్తించి తెలియజేస్తే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం కాకుండా మరింత ఆర్థిక సహాయము అందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే గ్రామాలలో సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్లను గుర్తించాలని తెలిపారు. మండలంలోని సమస్యలను గుర్తించి మండల అధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో తెలిపారు. నూతనంగా వచ్చిన అసిస్టెంట్ ఇంజనీర్లు గ్రామాల్లో తిరిగి సమస్యలను గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు.. కార్యక్రమంలో ఏఈలు సుబ్రమణ్యం, రమేష్ బాబు, శివకుమార్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, అన్ని సచివాలయాల అసిస్టెంట్ ఇంజనీరింగ్లు పాల్గొన్నారు

## బంగారు కుటుంబాల గ్రామ సభ కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక పెద్ద కొండప్ప కాలనీ సచివాలయం నందు “బంగారు కుటుంబాల గ్రామ సభ “కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంనందు పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా,స్థానిక మహిళ కౌన్సిలర్ భార్గవి మరియు సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది,వీఆర్వో అనూష సచివాలయ సంబంధిత వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఉపాధి హామీ పనులు

### గ్రామాల్లోమౌలిక సదుపాయాలు - పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు - డ్వామా పిడి ఆదిశేషారెడ్డి

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** శ్రామికులకు ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించడమే కాకుండా గ్రామాల్లో రోడ్లు రైతులకు మినీ గోకులం సదుపాయాలను కల్పించడం జరిగిందని డ్వామాప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేష రెడ్డి అన్నారు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం నిర్వహించారు ఉపాధి హామీ ప్రజా వేదికలో పాల్గొన్న డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు ఈ పనుల్లో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు ఈ పథకం ద్వారా మంజూరు చేసిన పనులను పటిష్టంగా నిర్వహించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు గత 2024-25 మార్చి నెల వరకు జరిగిన పనులను సోషల్ ఆడిట్ సిబ్బంది ద్వారా పరిశీలించడం జరిగిందన్నారు ఆ నివేదికలను బహిరంగ సమావేశం ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు ఈ పనుల్లో ఏవైనా తేడాలు జరిగి ఉంటే అసొమ్మును రికవరీ చేయడమే కాకుండా అందుకు సంబంధించిన సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు రాజుపాళెం మండలంలో9.35 కోట్ల పనులకు గాను ఈ సోషల్ ఆడిట్ ను నిర్వహించడం జరిగిందన్నారు అందులో రోడ్లు రైతుల మినీ గోకులాలు పూడిక తీత పనులు శ్రామికులకు పనులు కల్పించడం మెటీరియల్



ఉంటాయన్నారు అన్ని గ్రామ పంచాయతిల ఉపాధి పనుల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి డ్వామా అడిషనల్ పీడీ రామ లింగేశ్వర రెడ్డిజిల్లా విజిలెన్స్ అధికారి జుబేదా సోషల్ ఆడిట్ స్టేట్ టీమ్ మెంబర్ కోనయ్య సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్ డి ఆర్ డిఏ ఏపీడి వెంకటేశ్వర ప్రసాద్ పి ఆర్ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి ఉపాధి హామీ ఏపీవోలు వసంత కుమార్ లక్ష్మీనారాయణ ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీసిబ్బంది పాల్గొన్నారు

# రేపు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా సదస్సు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ నిషేధంపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో శనివారం తన అధ్యక్షతన అవగాహనా సదస్సు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి తెలిపారు. ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు పట్టణంగా చేయడానికి మున్సి పాలిటీ వారి ఆధ్వర్యంలో ప్రతి సచివాల యం నుంచి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని, ఈ టాస్ ఫోర్స్ కమిటీ వారు వారి సచివాలయ పరిధిలో ఉన్న అందరు వ్యాపారస్తులకు వారంలో ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం నాడు ప్లాస్టిక్ నిషేధం గురించి అవగాహన కలిగిస్తూ వారి షాపులలో ఉన్న ప్లాస్టిక్ సంబంధమైన 120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం కలిగిన క్యారీ బ్యాగులను మైక్రాన్ తో ప్రమేయం లేకుండా ప్లాస్టిక్ గ్లాసులను కప్పులను మరియు ఇతర ప్లాస్టిక్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని మరియు అపరాధ రుసుమును కూడా విధించి వసూలు చేస్తామని వివరించారు. కావున పై విషయం గురించి పట్టణంలోని అన్ని స్వచ్ఛంద సంస్థలు మరియు అందరు వ్యాపారస్తులు ప్లాస్టిక్ నిషేధం గురించి అవగాహన సదస్సును శనివారం పురపాలక సంఘం నందలి కౌన్సిల్ సమావేశ భవనంలో ఏర్పాటు చేశామని తెలిపారు. కావున ఈ సమావేశానికి అందరూ హాజరై మీ యొక్క సలహాలను, సూచనలను ఇచ్చి ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని మరియు ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు పట్టణముగా చేయుటకు సహకరించవలెనని కోరారు.

# రైతులు కూటమి ప్రభుత్వంలోనే దళారుల చేతిలో మోసపోయారు

### దళారీ వ్యవస్థను నిర్మూలించిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం - మాజీ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్

**పులివెందుల మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలోనే దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని, దళారీ వ్యవస్థను నిర్మూలించిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని, కూటమి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైకాపా నాయకులు చంద్రమౌళి, బాల అశ్వర్థ రెడ్డి, కనక, నాగరాజు, లక్ష్మీనారాయణ రెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, భాస్కర్ రెడ్డి లు అన్నారు. గురువారం పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ టైములో కూడా దలారి వ్యవస్థ లేకుండా రైతుల ఖాతాలలో కోట్లాది రూపాయలు వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. దలారి వ్యవస్థతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పులివెందులలోనే కోట్ల రూపాయల వెచ్చించి కోల్డ్ స్టోరేజ్ కట్టించడం జరిగిందన్నారు. ఒక ఐఏఎస్ అధికారిని నియమించి రైతులు దగా పడుతున్నారని రైతులతో వ్యాపారస్తులతో అనేకమార్లు చర్చలు జరిపి సూటు ఉండటం వలన రైతులు నష్టపోతున్నారని సూటు లేని వ్యవస్థ మార్కెట్ కు తీర్చుకొచ్చిన గొప్ప నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లు అన్నారు. దాదాపు 5 కోట్ల రూపాయలు వెచ్చించి మార్కెట్ యార్డులో చీనీ కాయల గోడౌన్లు నిర్మించడం జరిగిందన్నారు. ఒకప్పుడు అరటి ధరలు తగ్గాయి అంటే కమిషన్లు తీసుకొని దళారులతో కుమ్మక్కయ్యారని అన్న మీరు ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చాక చీని కాయల ధరలు ఎందుకు తగ్గాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 50,000 60,000 పలికిన చీనీ కాయలు, కూటమి ప్రభుత్వం వచ్చాక 20000, 15000, 10000, ఎందుకు పోతున్నాయని మీరేమైనా



కమిషన్లు తీసుకుంటున్నారా అని వారన్నారు. పులివెందుల నియోజక వర్గంలోని అన్ని మండలాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పైడిపల్లి డ్యాం, చిత్రావతి డ్యాం కు నీళ్లు తెప్పించిన అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాదా అని వారు ప్రశ్నించారు. తన తండ్రి నడిచిన బాటలోనే ఆయన నడిచి పెండింగ్లో ఉన్న కాలువలను పూర్తి చేసి ఈరోజు కాలువలలో నీళ్లు పారుతున్నాయి అంటే అది ఎవరి పుణ్యమో ఇప్పుడు మీకు అర్థం కాలేదా అని వారు ప్రశ్నించారు. పులివెందుల మండలం ఎర్రబల్లె చెరువు, వేముల మండలంలో నాయిని చెరువు, భూమయ్యగారి పల్లె చెరువుకు నీళ్లు అందక బోర్లలో నీళ్లు అడుగంటి నాయని అది మీకు కనిపించలేదని వారి ప్రశ్నించారు. మీకు రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే మీ నాయకులతో మాట్లాడి రేటు ఎందుకు తగ్గాయో కనుక్కొని వారికి ప్రభుత్వము నుండి న్యాయం జరిగేలా చూడాలన్నారు. చిత్తశుద్ధితో మా నాయకులు ఇచ్చిన పదవికి ఎక్కడే గాని మచ్చ లేకుండా, అవినీతి జరపకుండా అదే చిత్త శుద్ధ శుద్ధితో పని చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటినా కూడా చీని ధరలు ఎందుకు తగ్గు ముఖం పట్టాయో తెలుసుకోవాల్సిన అవసరం మీకు లేదా అన్నారు.

# బ్రాహ్మణులు, ఆర్యవైస్యులు ఐదు కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలో అమృత కలశం పేరిట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు, ఆర్యవైస్యులు మొత్తం ఐదు కుటుం బాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి అమావాస్య రోజు దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో పులివెందల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆర్యవైశ్య సంఘం పూర్వ అధ్యక్షుడు కొత్త రవికుమార్ ,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్, రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం, జోన్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు, వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు పబ్బతి దక్షిణా మూర్తి ,వాసవి క్లబ్ అధ్యక్షుడు రొట్టెల వినోద్ కుమార్, సెక్రటరీ మిట్ట మహే శ్వర్ గుప్తా, ట్రెజరర్ మెంటా హరికిషన్, మరియు వాసవి క్లబ్ సభ్యులు రాజ శేఖర్ గుప్తా,జూటూరు అనిరుద్ ,ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బాబు నీ హామీలు ఏమయ్యాయి...

### వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** ఎన్నికలకు ముందు నిరుద్యోగులు ఆడబిడ్డలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బాబునీ హామీలు ఏమయ్యాయి అని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విమర్శించారు మండల కేంద్రమైన రాజుపాళెంలో గురువారం సాయంత్రం బాబు షూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ అనే కార్యక్రమాన్ని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు అది లేదు ఆడ బిడ్డలకు నెలకు 1500 ఇవ్వలేదన్నారు గత ప్రభుత్వంలో ఇచ్చిన పెన్షన్లనే కొనసాగిస్తున్నారని కొత్త పెన్షన్లను మంజూరు చేయలేదన్నారు 50 ఏండ్లునిండిన వారికి పింఛన్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధి వరకు పరిమితం చేశారన్నారు అరకొర పథకాలే తప్పఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు ఇప్పటికే రెండవ ఏడుపాలన జరుగుతున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోగా ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడతారా అన్నారు ప్రజల సమస్యలపై శాంతియుత పోరాటం చేస్తామన్నారు వచ్చే మండల గ్రామపంచాయతి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని స్థానాల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు పార్టీ నాయకులు కార్యకర్తలకు అండదండగా ఉంటామన్నారు బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు వైసీపీ రాష్ట్ర




కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికలు వచ్చిన హామీలను స్కానర్ ద్వారా రూపొందించడం జరిగిందని వాటిని సెల్ ఫోన్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఉప ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదన్నారు ఎన్ని కేసులు పెడతారు అని ప్రశ్నించారు మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రజలకు ఇప్పటికే అర్థమైంది అన్నారు మహిళలు ఆర్టీసీలో పొరుగు జిల్లాలకు వెళితే టికెట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాణ కొండారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తామన్నారు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందు ఉంటాం అన్నారు గోపాయ పల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూజగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు అప్పటి ఇప్పటి ప్రభుత్వ వ్యత్యాసాలను తెలిపారు ఈ సమావేశంలో జడ్పీటిసి సభ్యురాలుఅంజనికుమారి వైసిపి యువ నాయకులు గౌతమ్ రెడ్డి జగదీశ్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి వెలవలి శేఖర్ రెడ్డి మండల నాయకులు బలరామిరెడ్డి వెంకటరెడ్డి ప్రతాపరెడ్డి భాస్కర్ రెడ్డి రవీంద్రారెడ్డి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జనాలపై కుక్కల దాడి

### కొట్టాలలో జరిగిన సంఘటన
### గతంలో జీవాలపై కుక్కల సైరా విహారం



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** కొట్టాల గ్రామంలోకుక్కల బెడద తీవ్రతరంగా మారింది గురువారం ఉదయం ఆ గ్రామ కాలని, వాటర్ ట్యాంకు, ప్రాథమిక పాఠ శాల రోడ్డుపై వెళ్తున్న ప్రజలపై కుక్క దాడి చేసింది దారిన వెళుతున్న వారిపై ఇష్టం వచ్చినట్లుగా కుక్క కరిచి గాయాలు చేసింది ఈ సంఘటనలో కాసా రామ కృష్ణా రెడ్డి ఒక మహిళ మరో ముగ్గురు పై కుక్క దాడిలో గాయపడ్డారు దగ్గరలోని నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ర్యాబిస్ టీకాలను వేయించుకున్నారు గతంలో ఇదే గ్రామంలో జీవాల దొడ్డిపై కుక్కల గుంపు దాడి చేసి రైతుకు తీవ్ర నష్టాన్ని కలగజేసాయి ప్రజలు జీవాలపై కుక్కల బెడద లేకుండా గ్రామపంచాయతి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సూర్య
KADAPA కడప జిల్లా
25 - 07- 2025 శుక్రవారం

# 27 న ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి అండర్ 18, 20 స్త్రీ పురుషులకు అథ్లెటిక్స్ పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై నెల 27 ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీరకళ్యాణ్ రెడ్డి, భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై.అహ్మర్ భాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు, పోటీలలో అండర్ 18 విభాగంలో (12/09/2007 - 11/09/2009) అండర్ 20 విభాగంలో (12/09/2005 - 11/09/2007) స్త్రీ పురుషులకు 100, 200, 400, 1000 మీటర్ల లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో క్రీడలలో పోటీలు నిర్వహించబడునని, ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని వివరించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు నెల 09,10,11వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక చేపడుతారని తెలిపారు. ఇందులో 16 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనవలెను వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని వివరించారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 సంప్రదించాలని సూచించారు.

# నేటి నుంచి శ్రావణ మాస ఉత్సవాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీలక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి ఆగష్టు 23వ తేదీ వరకు శ్రావణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి, అమ్మవార్లకు రోజూ విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక అలంకరణ ఉంటుందని పేర్కొన్నారు. రోజూ సాయంత్రం 6 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం చేస్తారని, అలాగే 8వ తేదీన ఉదయం 10 గంటలకు వరలక్ష్మీ వ్రతం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

# తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక వైస్ ప్రెసిడెంట్‌గా స్వర్ణ సుధాకర్



**కలసపాడు మేజర్‌న్యూస్:** తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ విజయకుమార్. పిడుగు కడప జిల్లా తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక అధ్యక్షులు. పల్లె. ప్రసాద్ ఆదేశాల మేరకు కలసపాడు (మండలం) కరణం వారి పల్లెకు చెందిన. స్వర్ణ. సుధాకర్ ను జిల్లా తెలుగు క్రైస్తవ ఫరీ రక్షణ వేదిక అధ్యక్షుడు పల్లె ప్రసాద్ ఆదేశాల మేరకు కడప జిల్లా తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక వైస్ పెసిడెంట్ గా నియమించడం జరిగింది తెలుగు క్రైస్తవా పరిరక్షణ వేదిక కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ స్వర్ణ సుధాకర్ నియమించడం జరిగిందని వారన్నారు.

# జిసిడిఓగా రూతు ఆరోగ్య మేరీ



**కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్):** బాలికా విద్యాభివృద్ధి అధికారిగా రూతు ఆరోగ్యమేరీ బాధ్యతలను స్వీకరించారు గురువారం కడప ఎన్జీవో కాలనీలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ నిత్యా నంద రాజులు వద్ద అధికారికంగా బాధ్యతలను చేప ట్టారు ఈ సందర్భంగా రూతు ఆరోగ్య మేరీ మాట్లా డుతూ జిల్లాలో ని కస్తూర్బా పాఠ శాలల్లో నాణ్య మైన విద్యను బాలికలకు అందిం చేందుకు శాయశక్తుల కృషి చేస్తా నని చెప్పారు. కేజీబీవీ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం పని చేస్తా నని తెలిపారు.

# 31 మద్యం సీసాలు స్వాధీనం.

## కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి.

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం పెద్ద కప్పలపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనుమతి లేకుండా 31మద్యం సీసాలను తీసుకు వెళుతుండగా, పోరుమామిళ్ల మండలం సీతారాంపురం క్రాస్ రోడ్డు వద్ద పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని, అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలకు వత్తాసు పలుకుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ సావిత్రి, కడప మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగిరెడ్డిలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్వయాన కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని, ఈ వ్యవహారంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కడప మరియు ప్రొద్దుటూరు ఎంఈఓలకే వత్తాసు పలుకుతున్నారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రి, కడప ఎంఈఓ గంగిరెడ్డిలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారిపోయారని అందుకే ప్రొద్దుటూరు పట్టణం,కడప నగరంలో ప్లే స్కూల్స్ అనుమతి లేకపోయినప్పటికీ అనధికారికంగా అనుమతులు మంజూరు చేస్తూ ప్రతి నెల మామూలు తీసుకుంటున్నారని, కొత్తగా కార్పొరేట్,ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలల అనుమతి విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని హైస్కూల్ కు ప్రమోట్ చేస్తామని చెప్పి ఆర్జెడి శ్యాముల్ పేరుతో వసూలు చేశారన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా యాజమాన్యాల దగ్గర లక్షలాది రూపాయలు తీసుకొని వాళ్లకు మంజూరు చేశారన్నారు, మరో వైపు ఫీజుల దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఏ ఒక్క పాఠశాల కూడా ఆకస్మిక తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు.ఏదైనా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల విషయంలో ఎంఈఓలకు ఫిర్యాదు చేస్తే వారికి అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలుపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం వాళ్లు కృషి చేయడం లేదని అందుకు నిదర్శనమే, గత నెలలో ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ లో లక్షలాది రూపాయలు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించాల్సిన స్థానాల కంటే అధికంగా కేటాయించడం వల్ల జనరల్ కేటగిరి లో ఉన్న ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేశారని స్వయాన ఉపాధ్యాయులు ఫిర్యాదు చేసిన ఆర్జెడి మొండి వైఖరి ప్రదర్శించారన్నారు.ఇలాంటి ఆర్జెడి శామ్యూల్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకోని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు

# నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం

## శ్రావణ మాసం విశిష్ట మాసం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వర్ష ఋతువు ఆరంభంలో వచ్చే శ్రావణమాసం లక్ష్మీ నారాయణులకు ప్రీతికరమైన మాసం వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా శ్రావణ మాసం గురించి పెద్దలు చెబుతారు. అలాగే ఈ నెలలో పౌర్ణమి నాడు చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చిందని ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తోంది. మహిమాన్వితమైన శ్రావణ మాసం విశిష్టతను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### దివ్యమైన మాసం శ్రావణ మాసం

శ్రావణమాసం లక్ష్మీనారాయణుల పూజకు ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రావణ మాసం శివపూజకు విశిష్టమైనది. శ్రావణమాసంలో అన్ని సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.

### ఎందుకింత పవిత్రత

శ్రావణ మాసంలో చేసే పూజలు, నోములు, వ్రతాలు అనంత పుణ్యాన్ని ప్రసాదిస్తాయని శాస్త్రవచనం. శ్రీమహావిష్ణువుకు, శ్రీమహాలక్ష్మికి, పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన ఈ శ్రావణమాసంలో వ్రతాలు, నోములు, పూజలు ఆచరించడం వలన విశేష ఫలితాలను, సకల సౌభాగ్యాలను కలుగుతాయని విశ్వాసం. అందుకనే ఈ శ్రావణ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారు.

### మహిళలకు ప్రత్యేకం

శ్రావణమాసం మహిళలకు ఎంతో పవిత్రమైన మాసం. ఎందుకంటే సాధారణంగా మహిళలు ఆచరించే వ్రతాలలో ఎక్కువ వ్రతాలు ఈ నెలలో ఉంటాయి. కనుక ఈ నెలను వ్రతాలమాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని బ్రహ్మాండ పురాణం, భవిష్యోత్తర పురాణాలలో పేర్కొన్నారు.

### శ్రావణంలోనే వ్రతాలు, నోములు ఎందుకు?

హిందూ సంప్రదాయం ప్రకారం నోములు, వ్రతాలు నిత్యపూజలో భాగం కావు. ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించి, శాస్త్రంలో నిర్దేశించిన సమయంలో మాత్రమే చేసేవి. ఏ పనైనా దీక్ష, పట్టుదలతో చేస్తామో దాన్నే వ్రతం అంటారు. ఏడాది మొత్తంలో అత్యంత శుభ మాసమైన శ్రావణ మాసంలో ఏ నోము చేసినా, ఏ వ్రతం ఆచరించినా సత్వర ఫలితం ఉంటుంది కాబట్టే ఈ మాసంలో నోములు, వ్రతాలు ఎక్కువగా చేస్తుంటారు. ఇక ఈ మాసంలో ఆచరించే ముఖ్యమైన వ్రతాలు గురించి తెలుసుకుందాం.

### సౌభాగ్యాన్నిచ్చే శ్రావణ మంగళ గౌరీ వ్రతం

శ్రావణ మాసంలో అన్ని మంగళవారాల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం, మంగళ గౌరీ నోము అని కూడా అంటారు. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లైన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే మొదటి శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం మొదలు పెట్టి శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించిన తరువాత ఉద్యాపన చేయాలి.



### నాగపంచమి

శ్రావణమాసం శుద్ధ పంచమిని నాగ పంచమిగా జరుపుకుంటారు. ఈ రోజు ఉపవాసాలు ఉండి నాగదేవతలను పూజించి పుట్టలో పాలు పోయడం వంటివి భక్తి శ్రద్ధలతో చేస్తే కుజ దోషాలు, నాగ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ముఖ్యంగా సుబ్రహ్మణ్యుడు సంతాన కారకుడు. అందుకే సంతానం కోరుకునే వారు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

### వరలక్ష్మీ వ్రతం

శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం చేసే వరలక్ష్మీ వ్రతం విశిష్టమైనది. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం, మాంగళ్య బలాన్ని గురించి వివరించినట్లు ప్రసిద్ధి.

### రాఖీ పౌర్ణమి

శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజు శ్రావణ పౌర్ణమి, రాఖీ పౌర్ణమిగా జరుపుకుంటాం. ఈ రోజు సోదర, సోదరీ సంబంధానికి సూచికగా రక్షాబంధన్ జరుపుకుంటాం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం కూడా శ్రావణ పౌర్ణమి రోజే వస్తుంది కాబట్టి ఈ రోజు తిరుమలలో స్వామివారి తిరు నక్షత్రం వేడుకలు వైభవంగా జరుగుతాయి.

### గోకులాష్టమి

శ్రావణ బహుళ అష్టమి రోజును కృష్ణాష్టమిగా, జన్మాష్టమిగా జరుపుకుంటాం. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కృష్ణుని ఆలయాల్లో కన్నయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఇక శ్రీకృష్ణుడు స్వయంగా సంచరించి నడయాడిన ద్వారకా, బృందావనం, మధురలో జన్మాష్టమి సంబరాలు అంబరాన్నంటుతాయి.

### ఇవి కూడా విశేషమైనవే!

ఇక శ్రావణ మాసంలో వచ్చే రెండు ఏకాదశులు కూడా పవిత్రమైనవి! ఇక ఈ మాసంలో చివరి రోజు పోలాల అమావాస్యను తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజు కందమొక్కను పూజించడం సాంప్రదాయం. ఇలా పండుగలు, నోములు, వ్రతాల మేళవింపుకు నిలయమైన శ్రావణ మాసానికి శుభ స్వాగతం చెబుదాం. ఆ శ్రీలక్ష్మి అనుగ్రహంతో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు పొందుదాం.

# వ్యవసాయ శాఖలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం

**మానవాళి మనుగడకు ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి. – శిక్షణ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.**

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని మినీ సెక్రటేరియట్ నందు గురువారం పులివెందుల డివిజనల్ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తారంగా ముందుకు తీసుకు వెళ్లడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది అయిన గ్రామస్థాయి సిబ్బందికి ఆ4 ఈ ఓ,వి ఏ ఏ, వి హెచ్ ఏ ఎమ్ పి ఈ ఓ అందరికీ కూడా ప్రకృతి వ్యవసాయం విస్తృతంగా ముందుకు తీసుకెళ్లడానికి ఏ విధంగా వారిని ప్రభావితం చేయాలన్న విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది అదేవిధంగా హార్టికల్చర్ ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అరటి చీని పంటలు ఈ డివిజన్ లో ఎక్కువ ఉన్నవి కాబట్టి వాటికి సమస్తృతంగా పోషకాలు అందించే విధానం పైన వారు తెలియజేశారు, అదేవిధంగా ఏకపంట అనే విధానాన్ని స్వస్తి పలికి పలుపంటల విధానాన్ని వెళ్లాలి పలు పంటల విధానం వల్ల రైతుకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు చెట్లు చనిపోకుండా ఉండాలి అంటే అదేవిధంగా పండ్ల మొక్కల మధ్య నవధాన్యాలు వేసి వాటిని వల్ల భూమికి కర్బన శాతం పెరిగి కావాల్సిన పోషకాలని మొక్కలు బాగా వచ్చి దిగుబడి



పెంచి మంచి పంటలు తీసుకోవచ్చుని అన్నారు రసాయన ఎరువుల భారం తగ్గి పెట్టుబడిని తగ్గించుకుని రైతు ఆరోగ్యమైన ఆహారాన్ని సమాజానికి మంచి ఆహారాన్ని ఇస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, వేముల వ్యవసాయ అధికారి ఓబులేసు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది.యన్ యాప్ ఏ.శ్రీనాత్ రెడ్డి , భాస్కర్ రెడ్డి,ప్రతాప్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆదర్శ రైతులు పాల్గొనడం జరిగింది.

# బకాయిలు ఉన్న విద్యుత్ బిల్లులను వెంటనే చెల్లించండి.

## సబ్ డివిజనల్ ఇంజనీర్ శ్రీకాంత్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న మైదుకూరు, ఖాజీపేట, దువ్వూరు, చాపాడు వనిపెంట సెక్షన్ లలోని గృహ , వాణిజ్య , పరిశ్రమ వ్యవసాయ తరగతిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సర్వీసు మీద ఉన్న విద్యుత్ బకాయిల మొత్తం ఎటువంటి ఆలస్యం లేకుండా చెల్లించి , అపరాధరుసుము లేదా విద్యుత్ సౌకర్యం తొలగింపు లాంటి చర్యలకు గురికాకుండా చూసుకోవాలని ఎలక్ట్రికల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. మీ విద్యుత్ బిల్లులు చెల్లించటానికి గడువు తేదీ అయిన 18వ తేదీ దాటిపోయినందున ఈ విషయం గమనించి వెంటనే బకాయిలు చెల్లించాలని. అన్ని ప్రాంతాలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ బిల్లుల వసూలు కౌంటర్లు తెరిచి ఉంటాయన్నారు, ప్రజల సౌకర్యార్థం ఈ ఆదివారం రోజు కూడా యధావిధిగా కౌంటర్లు పనిచేస్తాయని అన్నారు. అందరూ గమనించాలని కోరారు.

# శివకేశవులకు ప్రీతిపాత్రుడు హనుమంతుడు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** శివకేశవులకు అత్యంత ప్రీతిపా త్రుడు హనుమంతుడు. పురా ణాలలో ఆంజనేయుని చరిత్రను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవు తోంది. అతులిత బల సంపన్నుడు. బుద్ధిశాలి నిరంతర రామ భక్తుడు, కొలిచిన వారికి అభయ ప్రధాత, బ్రహ్మచారి ఇలా కొనియాడబడే ఆంజ నేయుడు నేటికీ చిరం జీవిగా ఉన్నారు. పిన్నల నుండి పెద్దల వరకు ఆంజనేయుణ్ని కొలవని వారు లేరంటే అతిశయోక్తి ఎంత మాత్రం కాదు. మన దేశంలో, ప్రపంచంలో అత్యధిక ఆలయాలు ఆంజనేయస్వామివే కావడం విశేషం. శైవ, వైష్ణవులు ఇరువురు శివుడు, విష్ణువులు ఇరువురికి ఆంజనే యుడు ప్రీతికరుడు. ఆయనను అర్చిస్తే శివకేశవులను ఇరువురిని పూజించినట్లే. ఆంజనేయుని స్మరణతో సర్వకార్యాలు సిద్ధిస్తాయి. అనారోగ్య సమస్యలు తొలగి పోతాయి. పీడపిశాచ బాధలు, గ్రహబాధలు ఉండవు. ముఖ్యంగా అంజనేయున్ని పూజించే వారికి ‘శనిగ్రహ పీడలు, బాధలు ఉండవు స్వయంగా శనిదేవుడు ఆంజనేయునికి ఈ వరం ఇచ్చారు. అత్యంత భక్తితో ఆంజనేయున్ని కొలుస్తారు.

**ఆంజనేయుడు శివపుత్రుడే: శివ, పార్వతుల పుత్రుడే ఆంజనేయుడు.**

ఈయన ఈశ్వర వంశసంభూతడని సూత మహర్షి ఒకనాడు తనను శౌనకాది మునులకు ఆంజనేయుని జన్మవృత్తాంతం తెలిపారు. పూర్వం కేసరి అనే మహాశివభక్తుడు పరమ శివుని గూర్చి ఘోర తపస్సు చేశారు. పంచాక్షరీ మంత్రబలంతో చేసిన తపస్సుకు మహాదేవుడు సంతసించి ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. అప్పుడు శివభక్తుడైన కేసరి తనకు అఖండ శక్తి సంపన్నుడు మహాజ్ఞాని, పరాక్రమ వంతుడు, బుద్ధిశాలి అయిన కుమారున్ని ప్రసాదించమని వేడుకున్నాడు. అపుడు పరమేశ్వరుడు శివభక్తుడైన కేసరితో నాయనా నీకు పుత్రప్రాప్తి లేదు. అయితే నీకు జన్మించిన కుమార్తె గర్భాన నీవు కోరిన కలిగిన దౌహిత్రుడు (మనవడు) జన్మిస్తాడని ఆశీర్వదించారు. అనంతరం శివభక్తుడైన కేసరి మహా తేజస్సు కలిగిన కుమార్తె జన్మించింది. ఆమెకు ‘అంజన అని నామకరణం చేశారు. అంజన పెరిగి పెద్దదైన పిమ్మట ఆమెను చూసి కేసరి అనే వానరవీరుడు వివాహమాడతాడు. అంజనాదేవి, కేసరిలకు చాలా కాలమైనా సంతానం కలుగలేదు. ఆ సమయంలో మాతంగ మహాముని అంజనాదేవితో పరమశివుని గూర్చి తపస్సు చేయమంటాడు. ఆ మహాముని ఆదేశం మేరకు అంజనాదేవి శ్రీ వేంకటాచంలోని ఆకాశగంగ ప్రాంతంలో ఘోరమైన తపస్సు చేయనారంభించింది. ప్రతి రోజు వాయుదేవుడు తపస్సు చేసుకుంటున్న అంజనాదేవికి ఒకఫలం ఇచ్చేవాడు. ఇదిలా ఉంటే ఒకమారు శివపార్వతులు వన విహారార్థమై శ్రీ వేంకటాచలం ప్రాంతానికి వస్తారు. అక్కడ ఒక మర్కట జంట (కోతులు) దాంపత్య క్రీడలో ఉండటం గమనించిన అది దంపతులు తాము కూడా అలా క్రీడించాలని భావిస్తారు. ఆదిదంపతులు అలా కోతుల రూపంలో మైథున క్రీడ సాగించిన సమయంలో పరమశివుని వీర్యం ఒక ఆకు దొన్నెలో పడుతుంది. తరువాత వాయుదేవుడు ఆకు దొన్నెపై ఉన్న వీర్యఫలాన్ని తపస్సు చేస్తున్న అంజనాదేవికి ఇస్తాడు. రోజూ మాదిరిగానే వాయుదేవుడు తనకు ఏదో ఫలం ఇచ్చారని అంజనాదేవి ఆ ఫలం స్వీకరిస్తుంది. కొన్నాళ్లకు ఆమె గర్భవతి అవుతుంది. దీంతో ఆందోళన చెందుతున్న అంజనాదే విని ఉద్దేశించి ‘అశీర ఆకాశవాణి ఇలా చెబుతుంది’. ఓ అంజనాదేవి ఈశ్వర కృపవల్ల నీకు ఒక బలవంతుడు. బుద్ధి వం తుడు, కారణ జన్ముడైన కుమారుడు జన్మిస్తా డు. ఆ బాలుడు శివకేశవులకు ఇరువురికి అత్యంత ప్రీతిపాత్రుడు. రాబోయే కాలంలో



శ్రీ మహావిష్ణువు మానవ అంశతో శ్రీరామచంద్రునిగా జన్మిస్తారు. ఆయనకు నమ్మినబంటుగా ఉంటూ దైవ కార్యంలో కీలక భూమిక పోషిస్తాడు. చిరం జీవిగా ముల్లోకాలకు పూజ్యనీయు . డు అవుతారు అని పేర్కొంది. పిమ్మట ఈ విషయం తెలుసుకున్న అంజనాదేవి, కేసరీ దంపతులు అంజనాదేవి తండ్రి, మహాశివభక్తుడు ఎంతో సంతోషిస్తారు. . వాయుదేవుడు అంజనేయున్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతూ ఉ అడిగిన ంటారు. వాయుదేవు నివల్ల జన్మించిన కారణంగా అంజనేయుణ్ణి వాయు పుత్రుడని, శ్రీరామచంద్రుడు హనుమంతుడని, అంజనాదేవి పుత్రుడు కనుక ఆంజనేయుడని కేసరి తన యుడు కావడం వల్ల కేసరి అని పిలుస్తారు. బాల ఆంజనేయుడు తన గురువుగా సూర్యున్ని ఆరాదించి సకల శాస్త్ర , పారంగతుడు అయ్యారు. చిన్నప్పుడు ఆకలిగా ఉన్న సమయంలో తన తల్లిని ఏదైనా తినడానికి ఇవ్వమన గా అంజనాదేవి నీకు కనిపించిన పండును తినమని చెబుతుంది. ఆ సమయం లో తూర్పున ఉదయిస్తున్న సూర్యభగవానుడు లక్షణాలు బాల ఆంజనేయునికి ఒక పండులా కనిపించారు. దీంతో అమాంతంగా ఆకాశానికి ఎగిరి సూర్యున్ని మింగడానికి ప్రయత్నించగా ఇంద్రుడు తన ‘ వజ్రాయుధం ప్రయోగిస్తాడు. దీంతో బాల ఆంజనేయుడు మూర్ఛ పోతాడు. వెంటనే వాయు దేవుడు బాల ఆంజనేయున్ని తీసుకొని ఒక గుహలోనికి వెళ్ళిపోతాడు. దీంతో ముల్లోకాలు గాలిలేక అల్లాడిపోతాయి. అప్పుడు వచ్చి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరులు స్వయంగా వచ్చి ఆంజనేయున్ని దీవించి అనేక వరాలు ఇస్తారు. మహావిష్ణువు గదను ఆయుధంగా ఇస్తాడు. బ్రహ్మదేవుడు చిరంజీవిగా వర్ధిల్ల మని ఆశీర్వదిం చాడు. ఈ విధంగా ఆంజనేయుడు నేటికి చిరంజీవిగా జీవించి ఉన్నారు. మహాశివుని వలె ఆంజనేయుడు కూడా భక్తనులభుడు. ప్రీతితో కొలిచిన వెంటనే పలికి అందరికి అభయహస్తంతో వరాలు ఇచ్చే దేవుడుగా కీర్తింపబడుతున్నాడు. ఆంజనేయస్వామికి మంగళవారం ప్రీతికరమైన దినం.

# నేడు గండి క్షేత్రానికి ఎర్రగుంట్ల నుంచి మహాయాత్ర ప్రారంభం

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పట్టణం నుంచి చక్రాయపేట మండ లం గండి క్షేత్రానికి మహా పాదయాత్ర ప్రారంభం కాను ంది. శు క్రవారం ఉదయం ఎర్రగుంట్ల పట్టణం లోనే క్రాంతి నగర్ కాలనీలో ఉన్న శ్రీ రామాల యం వద్ద నుంచి తెల్లవారు జాము ఐదు గంటలకు మహా పాద యాత్ర ప్రారంభం కాను న్నట్లు పాదయాత్ర కమిటీ నిర్వాహ కులు తెలియజేశారు . ఈ పాదయాత్ర లో సుమారు 250కు పైగా మంది భక్తులు పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. దాతల సహకారముతో ఈ మహా పాదయాత్ర కు ఎర్ర గుంట్ల పాదయాత్ర కమిటీ నిర్వా హకులు శ్రీకారం చుట్టా రు. ఉదయము 5 గంటల



నుంచి కోలాటం, చెక్కభజనలతో ఈ పాదయాత్ర ప్రారంభమై అదే రోజు రాత్రి గండి క్షేత్రంకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ పాదయాత్రలో పాల్గొంటున్న భక్తులకు దాతలు వివిధ రూపాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఉదయం టిఫిన్ పెద్దనపాడు గ్రామంలో, మధ్యాహ్నం భోజనం పాలగిరి క్రాస్ రోడ్డు శ్రీ కాశినాయన క్షేత్రం వద్ద, రాత్రి వేంపల్లి క్రాస్ రోడ్డులో పెట్రోల్ బంకు సమీపం వద్ద దాతలు పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలియజేశారు ఇటీవల తిరుమల పాదయాత్ర మహా దిగ్విజయంగా జరిగింది. గండి పాదయాత్ర కూడా మహా దిగ్విజయంగా జరగాలని కమిటీ నిర్వాహకులు భక్తులు కోరుతున్నారు.

# పాతకడప దళితులకు న్యాయం చేయాలని, ఎస్పీ, ఎమ్మెల్యేకి వినతి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పాత కడప దళితుల భూమి సమస్యను పురస్కరించి, వారికి న్యాయం చేయాలని, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశు, మడగలం ప్రసాద్ కోరారు. గురువారం ఎస్పీ కార్యాలయం నందు, స్థానిక ఎమ్మెల్యే వారి నివాసం లోని గ్రీవెన్స్ నందు, బిజిహెచ్‌పిఎస్ నాయకులు, బాధితులతో కలిసి వినతి పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాత కడప దళితులు వారి భూమి కోసం న్యాయమైన పోరాటం చేస్తున్నారని, వారి భూమి వారికి చెందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుంచి సుదీర్ఘంగా పాత కడప భూములపై ఆర్‌సిపి, డిజిహెచ్‌పిఎస్, విరోచమైన పోరాటం చేస్తున్నాయని, అయినా కూడా అధికారులలో ఎటువంటి చలనం లేదని ఆ కారణం చేతనే ఈ సమస్య నేటికీ పరిష్కారం కాలేదు అన్నారు. 28వ తేదీ సోమవారం నుంచి కలెక్టర్ కార్యాల యం వద్ద మళ్లీ రిలే నిరాహార దీక్షలను చేపట్టను న్నామని, దళితుల భూమి సమస్య పరిష్కారం అ య్యేంతవరకు ఈ



ఉద్యమం కొనసాగుతుందని, వారు అన్నారు కార్యక్రమాలలో ఓబులేసు, దివాకర్, వీర సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, చిన్న సుబ్బయ్య, పెద్ద ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర కడుపు నొప్పితో వ్యక్తి మృతి

**భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.**

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని సీనప్పభావి వీధికి చెందిన చెన్నంసెట్టి సుబ్బరాయుడు (34 సం”లు) మెడికల్ స్టోర్ జరుపుకు నేవాడు. అతను మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తీవ్ర కడుపునొప్పి రావడంతో పోరుమామిళ్లలోని పూజా హాస్పిటల్ తరలించగా ప్రథమ చికిత్స చేయడం జరిగింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం సుబ్బరాయుడు మృతి చెందినాడు. అతని భార్య చెన్నంసెట్టి శ్రీవాణి ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేయడం జరిగింది.

